విశాలాంధ్ర
చందా వివరాలు
దిన పత్రిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★★★ Regd No. 203

విశాలాంధ్ర

204228

సంపుటి 23 సంచిక 165 | విజయవాడ 11-9-73 మంగళవారం | 4 పేజీలు 15 పైసలు

అరబ్ దేశాధిపతుల సమావేశం నేడే

లీబియా, సెప్టెంబరు 10

ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష సంఘర్షణలో ఉన్న ఈజిప్ట్, సిరియా, జోర్డాన్ నాయకులు రేపు కైరోలో సమావేశం కానున్నారని పశ్చిమాసియా వార్తా సంస్థ ప్రకటించింది.

సహజ వనర్లను, పరిశ్రమలను జాతీయం చేసే హక్కు

అలీన దేశాలసభ ఆర్థిక తీర్మానం స్పష్టీకరణ

అల్జీర్స్, సెప్టెంబరు 9

తమ దేశంలోని సహజ వనరులను, పరిశ్రమలను జాతీయంచేసే హక్కు ప్రతి ప్రభుత్వానికి వున్నదని స్పష్టీకరిస్తూ ప్రవేశపెట్టిన ఆర్థిక తీర్మానాన్ని అలీన సభ నేడు ఆమోదించింది.

ఈ ఆర్థిక తీర్మానాన్ని అంతకు ముందు ఆర్థిక కమిటీ ఆమోదించింది.

ప్రాథమిక జీవన ప్రమాణాలు సాధించుకోడానికి ప్రయత్నిస్తున్న వర్ధమాన దేశాల ఆర్థిక పురోగతికి సామ్రాజ్యవాద శక్తులు అడుగడుగున అడ్డుతగులుతున్నాయని, సామ్రాజ్యవాద దేశాలు బహుళజాతి కార్పొరేషన్లు పేరుతో వర్ధమాన దేశాలను కొల్లగొడుతున్నాయని ఆర్థిక తీర్మానంలో విశదంగా విమర్శించాయి.

సామ్రాజ్యవాద శక్తులు కొన్నిసందర్భాల్లో వర్ధమాన దేశ ఆర్థిక వ్యవస్థలపై బాహాటంగానే దాడికి పూనుకుంటున్నాయని తీర్మానం అందించింది.

తన అంతరంగిక ఆర్థిక వ్యవహారాలను అజమాయిషీలో వుంచుకోడానికి, సొంత వనరులను జాతీయం చేసుకోడానికి ప్రతి దేశానికి హక్కువున్నదన్న సూత్రాన్ని అలీనసభ పూర్తిగా ఆమోదించింది.

జాతీయకరణ అనంతరం ఈ జాతీయం చేయబడిన పరిశ్రమలకు ఎంత మొత్తం నష్టపరిహారం చెల్లించాలి? ఏ రూపంలో చెల్లించాలి? అన్న విషయాలను నిర్ణయించే హక్కుకూడా ప్రతిదేశానికీ వున్నదని ఆర్థిక తీర్మానం స్పష్టీకరించింది.

ఒకదేశంకన్న సహజ వనరులనుస్వాధీనం చేసుకున్నప్పుడుకానీ, విదేశీ పారిశ్రామిక సంస్థలను జాతీయం చేసుకొన్నప్పుడుకానీ ఆ దేశం ఆర్థిక దాడికి లేక రాజకీయ వాత్యత్కరు గురి అయ్యే పక్షంలో ఆదేశానికి అన్ని అలీన దేశాలు తక్షణమే సహాయం అందజేస్తాయని తీర్మానంలోహామీ యిచ్చారు.

సభ ముగింపు

గత నాలుగురోజులుగా యిక్కడ కొనసాగుతున్న నాలుగవ అలీన శిఖరాగ్ర సభ నేటి సాయంత్రం ముగిసింది.

శాంతి సిద్ధాన్తాల సాధనకు తమ కార్యక్రమాలను మరింత సమన్వయ పరచుకోవాలన్న ఆశయ సాధనకు పునరంకిత మవుతూ సభ ముగిసింది.

అధ్యక్షులు బౌమెదిన్ శిఖరాగ్రసభను ముగిస్తూ తరిత్రాత్మకమైన ఈ సభకు అత్యంత అంతర్జాతీయ ప్రాముఖ్యత వున్నదని పేర్కొన్నారు.

గతంలో జరిగిన మూడు సభల కంటే ఈ నాలుగవ శిఖరాగ్ర సభ అన్ని విధాల ప్రాముఖ్యమైనది.

సభ ముగిసి ముగియగానే సభ తీర్మానాలకు అనుగుణంగానే క్యూబా ఒకహర్షణీయమైన ప్రకటన చేసింది.

ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాల రద్దుకు నిర్ణయం తీసుకున్నానని క్యూబా ప్రకటించింది.

ప్రస్తుత శిఖరాగ్ర సభలో కొన్ని సమస్యలపై సభ్యదేశాల మధ్య అభిప్రాయ భేదాలున్న మాట నిజమే అయినా మొత్తానికి సభలో ఏకాభిప్రాయం వ్యక్తమవుతుంది. అనేక తీర్మానాలను, ప్రకటనలను సభ ఏకగ్రీవంగా ఆమోదించడమే అందుకు నిదర్శనం.

ఇజ్రాయిల్ చర్యను ఖండించడంలోనూ, ఇంధనానికి అమెరికా విధానాన్ని విమర్శించడంలోనూ, తృతీయ ప్రపంచ దేశాల సామ్రాజ్య దేశాల దోపిడీని అంతం చేసి ఆర్థిక పురోగతికి సమైక్యంగా కృషి చేయవన్న విషయంలో మా శిఖరాగ్ర సభలో సంపూర్ణ ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

సభ ఆమోదించిన ఈ తీర్మానం సరిగ్గా 24 గంటలు ఆలస్యంగా ముగిసింది.

ఈసమస్య అధ్యక్షులు అన్వర్ సాదాత్, లిబియా అధ్యక్షులు గద్దాఫీ, ఇథియోపియా చక్రవర్తి హైలీ సెలాసీ, సోమాలియా అధ్యక్షులు మహమ్మద్ సియాద్ బారే, సైప్రస్ అధ్యక్షులు మకారియోస్, సూడాన్ అధ్యక్షులు జాఫర్ నుమైరీలు సభముగియక ముందుపే స్వదేశం బయలు దేరారు.

అలీన శిఖరాగ్రసభకు మొత్తం 76 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. అయితే సభ అధ్యక్షులు బౌమెదిన్ ముగింపు సందర్భంగా ప్రసంగిస్తున్నప్పుడు 12 మంది ప్రతినిధుల స్థానాలు ఖాళీగా వున్నాయి. వారంతా ముందే స్వదేశం బయలుదేరారు.

ప్రసంగ శాంతి సాధనలో తమ పాత్ర నిర్ణయాత్మకమైనదన్న విషయాన్ని అలీన దేశాలు నిరూపించాయి. ఈ సభ మూలంగా తృతీయ ప్రపంచ దేశాలవాణి ప్రపంచం అని ఆయన అన్నారు.

11వ తేదీ కాస్ట్రో న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

క్యూబా ప్రధాన మంత్రి ఫైడల్ కాస్ట్రో ఈ నెల 11 వ తేదీ సాయంత్రం ఇక్కడకు చేరుకున్నట్టు ఒక అధికార ప్రకటనలో తెలియచేయబడింది.

12 వ తేదీ ఉదయం ఇక్కడ నుంచి తిరిగి వెళతారని ఆ ప్రకటన తెలిపింది.

డాక్టర్ల నిరసన సమ్మె ఉపసంహరణ

ప్రధానమంత్రి విజ్ఞప్తిమేరకు

బొంబాయి, సెప్టెంబర్ 10

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞప్తిని పురస్కరించుకొని రేపు దేశవ్యాప్తంగా జరగవున్న డాక్టర్ల నిరసన సమ్మెను భారత మెడికల్ అసోసియేషన్ ఉపసంహరించింది.

ప్రధాని ఆర్థర్స్‌నుండి ఢిల్లీ వెళుతూ, బొంబాయిలో అగినప్పుడు చేసిన విజ్ఞప్తి మేరకు సమ్మె ఉపసంహరించడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు ఎం. ఆర్. భేదే ఒక ప్రకటనలో తెలిపారు.

24 రోజులనుండి మహారాష్ట్రలో ప్రభుత్వ మున్సిపల్ ఆస్పత్రుల డాక్టర్లు చేస్తున్న సమ్మెకు తోడ్పాటుగా తలపెట్టిన నిరసన సమ్మె ఉపసంహరింపబడింది.

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రఫీ అహ్మద్ కిదవాయ్ డాక్టర్ల ప్రతినిధులమధ్య అనుకూలమైన పరిష్కారానికై జరిగిన చర్చలు జరగడంవలనకూడా సమ్మె ఉపసంహరణకు మరొక కారణమని శ్రీ భేదే తెలియచేసారు.

కొత్తగా ఉక్కు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

తీవ్రమైన వనరుల కొరత ఏర్పడిన దృష్ట్యా, అయిదవ ప్రణాళికలో కానీ అరవ ప్రణాళికలో కానీ కొత్తఉక్కు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయరాదని కేంద్రం నిర్ణయించిందని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అయితే, అరవ ప్రణాళిక కాలంలో ఉక్కు దిగుమతులను అధికంచేసుకొంటారు. భోకారో మీలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని కూడా పెంచుతారు.

ఈ రెండు చర్యలు చేపట్టడంవల్ల ఉక్కు అవసరాలను తీర్చడానికి కేంద్రం ప్రయత్నిస్తుందని అవర్గాలు తెలిపాయి.

పరదలవల్ల రు. 120 కోట్లనష్టం

గుజరాత్‌లో

అహ్మదాబాద్, సెప్టెంబరు 9

గుజరాత్‌లో పెక్కు నదులు పొంగి పొరలడంవల్ల రు. 120 కోట్లు మేరకు ఆస్తి, పంటలు నష్టమయ్యాయని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చిమన్ భాయ్ పటేల్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కనీసం 86 మంది ఈ వరదల్లో మరణించారని, 21 మంది జాడ తెలియడం లేదని ఆయన అన్నారు. వివిధ జిల్లాలనుండి యింకా సమగ్రంగా వార్తలు అందలేదని, కాని పంటల నష్టం రు.50 కోట్లు, ప్రైవేట్ ఆస్తులనష్టం రు. 40కోట్లు, ప్రభుత్వ ఆస్తుల నష్టం యి. 27 కోట్ల దాకా వుండవచ్చునని ఆయన అన్నారు.

రైల్వేల నిర్వహణకు ప్రాంతీయ సైన్యం రాక

హైద్రాబాద్, సెప్టెంబరు 9

షోలాపూర్ డివిజన్‌ను సెంట్రల్ రైల్వేతో కలపాలని నిబంధి చేస్తున్న ఆందోళనమూలంగా బొంబాయి-మద్రాస్ మార్గంలో నడిచి పోయిన రైళ్ళనుసరపడానికై మూడుకంపెనీల ప్రాంతీయ సైన్యాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులుపిలిపించారు.

షోలాపూర్ డివిజన్‌లో ప్రాంతీయ సైన్యానికి చెందిన 500 మంది ఇంజనీరింగ్ సిబ్బందిని విధుల నిర్వహణకు నియమించినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్)తో కూడిన ఒక ప్రత్యేక రైలు షోలాపూర్‌కు నేటి ఉదయం చేరుకొంది.

మరొక చర్యగా ఇంకెన అత్యవసర సర్వీసుల నిర్వహణకు రానున్నది.



కాంగ్రెస్, సిండికేట్ విలీనసమస్య లేదు

అహమ్మదాబాద్, సెప్టెంబరు 10

కాంగ్రెస్ విలీనం గురించి శ్రీ కామరాజ్ నాడార్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిపిన చర్చల్లో నిర్దిష్టమైన పురోగతి ఏమీ వుండదని సిండికేట్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న చెప్పారు.

ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తాము చేసిన దానికి క్షమాపణ చెప్పుకోవిదే కాంగ్రెస్‌లో విలీనం అంటూ వుండదని, శ్రీ దేశాయ్ అన్నారు. విలీనం జరగాలంటే కాంగ్రెస్ నాయకులే ముందుకు వచ్చారని ఆయనన్నారు.

ఉభయపార్టీల మధ్య విలీనీకరణ ప్రతిపాదన లేదని శ్రీ కామరాజ్ లోగడే సిండికేట్ అధ్యక్షులకుచెప్పారని ఆయన అన్నారు.

ఏడు నెలల లోపల కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని తన విశ్వాసమని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టడానికి మొత్తం ప్రతిపక్షాల బలం చాలనప్పటికీ తాను చేసిన పాపానికు అది పడిపోతుంది అన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ ఒరిస్సాలలో కాంగ్రెస్ చిత్తైపోతుందని శ్రీ మురార్జీ అన్నారు.

శ్రమజీవుల విప్లవ నాయకుడు

శ్రీ బాలభాస్కరరావు మృతిపట్ల రాజశేఖర్, గౌడ్‌ల సంతాపం

హైద్రాబాద్, సెప్టెంబరు 10

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీమాలెంపాటి బాలభాస్కరరావును దారికాచి దారుణంగా హత్యచేసిన విషయం తమను విభ్రాంతి కలిగించిందని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రాజశేఖర్‌రెడ్డి, ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ రాజబహదూర్‌గౌడ్ వేరొక ప్రకటనలో తెలిపారు.

చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా సాగిన గాజాల్లంకా రైతు పోరాటంలో ఆయన నాయకత్వం వహించారని, పేద ప్రజల పక్షాన అయన విశ్రాంతి పోరాటం నిర్వహించారని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఒక వీరోచిత యోధుని, గ్రామ తీపుల విప్లవ నాయకుని పొట్టన పెట్టుకున్న హంతకులను వెంటనే పట్టుకుని తగిన విధంగా శిక్షించాలని వారు డిమాండు చేశారు.

నిందితుల ఇళ్ళు గుర్తింపు

విజయవాడ, సెప్టెంబరు 10

కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావును హత్య చేసినట్లు అనుమానింపబడుతున్నవారి యిళ్ళను పోలీసు బాగిలాలు గుర్తించాయని కృష్ణాజిల్లా యస్. పి. శ్రీ హెచ్.జి.దొర నేడిక్కడ తెలిపారు.

నిందితులు యిళ్ళలో లేరని, ఒక పక్షం అభిప్రాయపడ్డారు. నిందితులను అరెస్టు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. (వి. వి.)

పోలీసుల కథనం

హైద్రాబాద్, సెప్టెంబరు 10

శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు హత్య గురించి యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన అధికార సమాచారం ఇదీ ఉంది.

"నిమ్మగడ్డ వాస్తవ్యులు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అయిన శ్రీ యం. బాలభాస్కరరావు సెప్టెంబరు 9వ తేదీ ఉదయం దాదాపు 11 గంటలకు స్వగ్రామం నుండి పడమటకు సైకిల్‌పై వెళ్తూండగా చెరకు పొలంవద్ద యం. వెంకటేశ్వరరావు మరొక 11 మంది అర్ధగంట వివక్షతోరహితంగా పొడిచారు. శ్రీ బాలభాస్కరరావు అక్కడికక్కడే మరణించారు. గ్రామంలో ముగాలు, తీవ్ర కక్షత్వంవల్ల ఈ హత్య జరిగినట్లు తెలుస్తుంది. హత్యకు క్రమక్రమ చెరకు అభివృద్ధి దార్ల సంఘంతో సంబంధం ఉంది. గుడివాడ డివ్యూటీ పోలీసు సూపరింటెండెంట్ హత్య జరిగిన ప్రాంతానికి, పరిశోధనకై వెళ్ళారు."

సోషలిస్టు ఫ్రంట్ నాయకుని సంతాపం

శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు దారుణంగా హత్యకావింపబడ్డారని తెలుసి దిగ్భ్రమ, బాధను పొందానని ప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు పంటు కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ టి. వెంకట్రామయ్య ఒక ప్రకటనలో సంతాపం వెలిబుచ్చారు.

ఆ ప్రకటనలో యిలా అన్నారు.

కేవలం రాజకీయ వైషమ్యాల దృష్ట్యా హత్యలు కొడిగట్టడం దారుణం. గర్హనీయం. మితవాద శక్తుల దౌర్జన్యకాండమే గుర్తెరిగి తదనుగుణంగా అభ్యుదయపార్టీలు, పేద ప్రజానీకం అప్రమత్తతతో మెలగాలి.

శ్రీ బాలభాస్కరరావు కుటుంబానికి, వారి సహచరులకు నా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరచుకుంటున్నానని ఆ ప్రకటనలో తెలిపారు.

తూర్పుగోదావరి కమ్యూనిస్టుల సంతాపం

రాజమండ్రి సెప్టెంబరు 10

"పీడితప్రజల వీరోచిత పోరాటయోధుడు కామ్రేడ్ బాలభాస్కరరావును పట్టపగలే గూండాలు పాశవికంగా హత్యచేశారన్న వార్త

మిగతా 3 వ పేజీలో

చౌ ఎన్ లైపై తీవ్రవాదులదాడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

చైనాలో ప్రధాని చౌఎన్ లైపై తీవ్రవాదులు పెద్దఎత్తున దాడిచేస్తున్నట్లు అమెరికా పత్రిక "టైమ్" కథనం

ఇటీవల చౌ ఎన్ లై హఠాత్తుగా మంచూరియాకెళ్ళి అక్కడ జనరల్ చెన్‌షిన్‌ను కలుసుకున్నారు. తీవ్రవాదులనుండి వస్తున్న "తీవ్రమైన ప్రమాదాలకు" దాడిని తట్టుకోవడానికి జనరల్ చెన్ తోడ్పాటుకై హామీ యిస్తున్నారని చెప్పిన దేశాల్లోని అత్యధిక పరిశీలకుల భావం.

రెడ్ గార్డ్ ఉద్యమం 7 వ వార్షికోత్సవం సందర్భంలో గత నెలలో పెకింగ్ అధికార పత్రికలు పరుషమైన వ్యాసాలు ప్రచురించడంతో తీవ్రవాదుల దాడి ప్రారంభమయిందట.

సాంస్కృతిక విప్లవకాలంలో చెప్పుకొన్న ఆర్థిక వ్యవస్థ పుంజుకోడానికి రీతులు అన్నవి వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ప్రవేశపెట్టిన పాదార్థిక ప్రోత్సాహాన్ని దృష్టిలో పెట్టుకుని కూడా తీవ్రవాదులు చౌ ఎన్ లైను విమర్శిస్తున్నారట.

"చరిత్రను వెనుకకు నడిపించడానికి జరుగుతున్న బూర్జువాప్రయత్నాలను వమ్ము చేయకపోతే మనం తుదిని పెట్టుకునిపోతాం. అంతేగాకుండా మనం ఈ వరకే సాధించిన విజయాలుకూడా నిష్ఫలమౌతాయి" అని రెడ్ ఫ్లాగ్ పత్రిక హెచ్చరించింది.

అలీన దేశాలలో వినూత్న విశ్వాసం

న్యూఢిల్లీలో శ్రీమతి గాంధి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

అలీనదేశాలలో గతంలోనికి అత్మ విశ్వాసం, శక్తి నేడు కనిపించాయని అర్థిర్స్ అలీనదేశాల శిఖరాగ్ర సభనుండి నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చిన ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

"ఆర్థిక రాజకీయ రంగాలలో అలీన దేశాలమధ్య సహకారానికై నిర్మాణాత్మకమైన సానుకూలమైన" ప్రతిపాదనలకు తుది రూపమివ్వబడినవని చెప్పారు. అయితే వాటిని అమలుపరచడంపైనే అంతా ఆధారపడి ఉందన్నారు.

గతంలో అలీనదేశాల నిర్ణయాలు ప్రకటనల అమలులో ముఖ్యంగా ఆర్థిక రంగానికి సంబంధించి నిస్పృహయత గోచరించేదన్నారు.

అలీన దేశాల శిఖరాగ్ర సభ కీలకమైనది. మున్నెన్నడూ లేనంత విస్తృతమైనది అని శ్రీమతి గాంధీ చెప్పారు.

అంతకు ముందు విమానాశ్రయంలో అనేకమంది కేంద్ర మంత్రులు, ప్రభుత్వాధికారులు, రాజకీయేతర శక్తుల స్వాగతం పలికారు. ఆమె పత్రికలవారి సమక్షంలో మాట్లాడారు.

అలీనదేశాల ఉద్యమంలోకి ఎక్కువ సంఖ్యలో అనేకదేశాలు రావడంవల్ల సైద్ధాంతికంగా ఇది కలగూరగంపలా తయారయిందని ఒక విలేకరి అన్న మాటకు శ్రీమతి గాంధీ విభేదించలేదు. ఆర్థిక రంగంలో అగ్రరాజ్యాలపై రెట్టింపు తీయడానికి అలీన దేశాలు ఉద్యమం విస్తరించడం అవసరమన్నారు. అర్థిర్స్‌లో చిన్నపాటి వివాదాలను పత్రికలు గోరంతలు కొండంతలుగా చిత్రించాయని చెప్పారు.

ఆఫ్రికా దేశాం స్వాతంత్ర్య పోరాటం ముందరుగు వేయడం మహాసభలో స్పష్టంగా కనిపించిందనీ, ఇది ఎంతో అభినందనీయమైనదనీ అన్నారు.

కొన్ని లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు, స్వీడన్ లేఖరంలో అలీన ఉద్యమానికి అన్ని ఖండాలలోనూ ప్రాతినిధ్యం లభించినదని శ్రీమతి గాంధీ కలిసి యిక్కడికి వచ్చిన విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

బ్రెజ్నెవ్‌కు బిరుదు

సోఫియా, సెప్టెంబరు 9

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్‌కు బల్గేరియా ప్రభుత్వం "బల్గేరియా ప్రజా రిపబ్లిక్ మహానాయకుడు" అన్న బిరుదు ఇచ్చింది.

బల్గేరియా-సోవియట్ సంబంధాల అభివృద్ధికి, పటిష్టతకూ, సోషలిజం అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు, నాజీ ఫాసిస్టుల దురాక్రమణను నిర్మూలించడంలో స్వయంగా ఆయన నిర్వర్తించిన సాహసోపేత పాత్రకూ ఆయనకు ఆ బిరుదు ప్రదానం చేశారని బి. టి. ఏ. వార్తా సంస్థ తెలిపింది.

రాష్ట్ర మాజీ మంత్రుల ఢిల్లీ పయనం

విజయవాడ, సెప్టెంబరు 10

రాష్ట్ర మాజీమంత్రులు శ్రీ యం. వి. కృష్ణారావు, వి. శ్రీరామమూర్తి నేడుదయం ఢిల్లీ వెళ్ళారు. ప్రధాని ఆహ్వానంమీదట వచ్చింతైనా వారు ఢిల్లీ వెళ్ళారు. వారు రైల్లో వెళ్ళారు. వారితోపాటు కాంగ్రెస్ శాసన సభ్యులు అనీఫ్‌పాషా, సి.హెచ్. వెంకట్రావు వున్నారు.

శ్రీ యం.వి. కృష్ణారావు యు.యన్.వి. విలేకరితో మాట్లాడుతూ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారంతో అంధ్రప్రదేశ్ సమైక్యత రక్షింపబడగలదని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఢిల్లీలో కనుగొనబడగలదని కూడా అన్నారు.

చొక్కారావు ఢిల్లీరాక

హైదరాబాద్, సెప్టెంబరు 10

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరమ్ ఉపాధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు ఈ రోజు ఢిల్లీ వచ్చారు.

ప్రధానితోనూ, కేంద్ర నాయకులతోనూ ఆయన చర్చలు జరుపుతారు.

ఆయన ఢిల్లీ వెళ్ళేముందు ఆంధ్ర పేర్పాటు కాంగ్రెసు నాయకులు వి. వి. సుబ్బారెడ్డి, పి. బసిరెడ్డితో చర్చలు జరిపారు.

చెన్నారెడ్డి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ముల్కీ సమస్యపై కేంద్ర నాయకులతో చర్చలు జరిపేందుకు ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం నాయకులు శ్రీ యం. చెన్నారెడ్డి నిన్న ఢిల్లీ వచ్చారు.

కేంద్రం పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని పేర్పాటువాది కాంగ్రెస్ గ్రూపు నాయకులు సమైక్యతావాదులనాయకులఖండికా కొంతమంది ఢిల్లీ రానున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుతో కొద్ది రోజులుగా ఇక్కడే వుండి కేంద్ర నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

కేంద్రం నుండి ఫోన్‌ద్వారా పిలుపు రావడంచేత తాను ఢిల్లీ వచ్చానని, తెలంగాణా ప్రజల ప్రయోజనాలు కాపాడే పరిష్కారం కుదురుతుందని తాను భావించడం లేదని శ్రీ చెన్నారెడ్డి యు. ఎన్. ఐ. విలేకరికి తెలియచేశారు.

మద్రాసు, సెప్టెంబర్ 10

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈరోజు ఉదయం ఒక నర్సింగ్ హోంలో చేరారు.



కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశం

టి. యన్. సి. సి. ఇబ్బంది

మద్రాసు, సెప్టెంబరు 10

అధికారదరంకు వ్యతిరేకంగా డి. యం. కె. ప్రభుత్వ అవినీతి చర్యలకు నిరసనగా సెప్టెంబర్ 18న జరిగే తమిళనాడు బంద్‌లో పాల్గొనవద్దని రాష్ట్ర కాంగ్రెస్‌కు ఆదేశం పంపిస్తూ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం కొత్త పరిస్థితి తెచ్చిపెట్టింది.

తమ నిర్ణయాన్ని కాదన్న అధిష్ఠానవర్గ కార్యకర్తలు కాంగ్రెసు కార్యకర్తలలో నిరుత్సాహాన్ని కలగచేశాయి.

కమ్యూనిస్టుపార్టీ, అన్నా డి.యం.కె.లు బంద్ సన్నాహాలు చేస్తున్న దశలో తమిళనాడు కాంగ్రెస్ వారు తమకుకూడా బంద్ కార్యక్రమంలో పాల్గొంటామని ముందుకు వచ్చారు. కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వి. రామయ్య, పజ్జాగ సుందరంలు కాళ్యావరణ సమితి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాలు కొన్ని టి. యన్. పి. సి. కార్యాలయంలో జరిగాయి.

కాంగ్రెస్ ప్రతినిధులు బంద్‌ను పూర్తిగా బలపరిచారు.

అధిష్ఠానవర్గంతో సంప్రదించి ఏ పని అయినా చేయాలని అధిష్ఠాన వర్గం తెలిపింది. అయితే తమిళనాడు కాంగ్రెసు పరిస్థితి దెబ్బతినకుండా వుండేందుకు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నది.

అధిష్ఠానవర్గం ఆ దేశం మేరకు బంద్‌లో పాల్గొనకపోయినా అవిరోధ కార్యావరణ సమితిలో సభ్యులుగా వుంటారని తమిళనాడు కాంగ్రెస్ వారు తెలుపుతున్నారు. (వి. పి. ఎ)

విజయవాడలో నిషేధాజ్ఞలు

విజయవాడ, సెప్టెంబరు 9

ఈ రోజు సాయంత్రం 4 గంటలనుండి సెప్టెంబరు 20 తేదీ అర్ధరాత్రివరకు విజయవాడ పట్టణంలోను, పటమట పంటాయితీ పరిధుల్లోను పోలీసుయాక్టు సెక్షన్ 30క్రింద సభలు, ఊరేగింపులు జరగరాదని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు నిషేధాజ్ఞలు జారీ చేశారు.

వాణిజ్యమంత్రి టోక్యో ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

వాణిజ్యమంత్రి శ్రీ డి.పి. ధరోపాధ్యాయ రేపు ఉదయం టోక్యో బయలు దేరి వెళ్ళారు. అక్కడ వచ్చే బుధవారం ప్రారంభం అయ్యే వ్యాపార సంప్రదింపులలో పాల్గొనే ప్రతినిధివర్గానికి నాయకత్వంవహిస్తారు



ఆదివారంనాడుదయం తాడేపల్లి వద్ద ఆర్. టి. సి. బస్ ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 11 మంగళవారం

విప్లవ జోహార్లు

విప్లవమే జీవిత వృత్తిగా స్వీకరించి, తుదకంటా ఆ ధ్యేయంకొరకే అచంచలంగా కృషిచేసిన ఉత్తమ కమ్యూనిస్టు విప్లవకారుల కోవకు చెందినవారు కామ్రేడ్ మూలెంపాటి బాలభాస్కరరావు.

1948-51 రహస్య కాలంలో పోలీసు తుపాకీ గుండ్లను జయించి జీవించిన దిటవుగుండెగల యోధుడు. లంకల పోరాటంలో జమీందారీ, భూస్వామ్య వర్గాలను ప్రతిఘటించి పేద ప్రజలకు మేరువుగా నిలచిన కామ్రేడ్ భాస్కరరావు సామాజికస్పృహ త్యాగాలను దేవరకోట సీమ ప్రజలు ఆ రోజులలో కథలుగా చెప్పుకొనేవారు.

నమ్మిన కమ్యూనిస్టు ఉద్యమం కొరకు ఏ త్యాగమైనా చెయ్యటానికి ఎన్నడూ వెనుకాడలేదు. ఆస్తి పాస్తులను పార్టీకి, ప్రజా ఉద్యమాలకు వెచ్చించారు. తనతోపాటు కుటుంబ సభ్యులను సైతం పార్టీలోకి, ప్రజానంఘాలలోకి తీసుకొచ్చి పార్టీ సేవకు పాటుబడిన ఆదర్శ కమ్యూనిస్టు.

నిన్న గాక మొన్న కొంగనిల్వలను వెలికితీసే ఉద్యమంలో ముందుండి నాయకత్వంవహించి లక్షలాది రూపాయిల విలువ చేసే ఎరువులను తెలంగాణానికి కంట్రోలుధరకు అమ్మినవారు. అధికధరల వ్యతిరేక ఆందోళనలో భాగంగా జిల్లాలో పలు కేంద్రాలలో పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తల నుత్సాహపరచి, ఆందోళనలకు సమీకరించారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంరోజులలో జరిగిన ఘాసిస్టు దాడులనుంచి పార్టీని సంరక్షించటంలో అద్భుతమైన కృషి చేశారు.

కృష్ణలంక భూములు పేద ప్రజలకే చెందాలిగాని, జమీందారుకు చెందవు, చెందరాదు-అంటూ లంకల గ్రామాల ప్రజానీకాన్ని సమీకరించి కోర్టులలోను, బయట నిరంతర ఆందోళన జరిపిన భాస్కరరావు తన జీవితకాలంలోనే ఆ విజయాన్ని సాధించాడు కనుకనే భూస్వామ్య వర్గాలకు, కమ్యూనిస్టు వ్యతిరేకశక్తులకు భాస్కరరావు అంటేకసి. భాస్కరరావును శాశ్వతుడుగా తొలగించేందుకు భూస్వామ్యవర్గాలు, వారి తొత్తులు గతం నుండి కుట్ర చేస్తూనే వచ్చారు. పిరికిపందలు, తుచ్ఛులు, మాటువేసి ఒంటరిగా వస్తున్న భాస్కరరావును పెనకత్తులతో పొడిచి బలిగొన్నారు.

కామ్రేడ్ బాలభాస్కరరావు అమరవీరుడు. విప్లవకారుల జీవితమే ఉత్కృష్టమైనది. అందునా కమ్యూనిస్టు విప్లవకారుల జీవితంగర్వించదగినది. పరమోత్కృష్టమైనది. జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన కామ్రేడ్ బాలభాస్కరరావుకు యిదే మా విప్లవ జోహార్లు. శోక సంతప్తులైన వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుతాపాశ్రువులు.

నూనె పరిశ్రమకు సోవియట్ సాయం

మన దేశంలో వంటనూనె ప్రధానాహార తయారీ అంతా ప్రారంభదశలో వున్న స్థితిలో సోవియట్ యూనియన్ మన దేశపు పరిశ్రమాభివృద్ధికి మరో ముఖ్యమైన కానుక నిచ్చేందుకు సిద్ధపడింది. ఇది ప్రత్యేకత్రవజేలోని మధుర వద్ద మన దేశం ప్రభుత్వ రంగంలో నిర్మించతలపెడుతున్న నాలుగోనూనె శుద్ధి కర్మాగారం. ఏటా 60 వేల టన్నుల ఉత్పాదక శక్తితో పని చేసే ఈ కర్మాగారాన్ని 1977 సంవత్సరాంతానికల్లా నిర్మించి పనిలో పెడతారు.

మన దేశంలో మనమే శుద్ధిచేసుకోగల యంత్రాలు పోగా మిగిలిన వాటన్నిటికీ సమకూర్చేందుకు సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది. ఇందుకు సంబంధించిన ఒప్పందంమీద సోవియట్, భారత ప్రభుత్వాల సంతకాలు ఈ సంవత్సరం జూలై మూడోవారంలో మాస్కోలో సంతకాలు చేశారు. మధుర కర్మాగారంతో పాటుగానే కాయాలోని కర్మాగారం ఉత్పాదక శక్తిని మరో 30 లక్షల టన్నులు పెంచాలని కూడా భారత ప్రభుత్వం నిర్ణయించింది.

నూనె ఉత్పత్తి, నూనె శుద్ధి విషయంలో పశ్చిమ దేశాల గుత్త కంపెనీల్లో ధృతరాష్ట్రి కౌగిలి నుండి బైటపడి స్వయం సమృద్ధిని సాధించేందుకు మన దేశం సాగిస్తున్న కృషిలో యీ కొత్త కర్మాగారానికి ఎంతో ప్రాధాన్యం వుంది. ఈ ఒప్పందం కుదిర్చి తీసి భారత్-సోవియట్ ఆర్థిక సహకార స్థిరాభివృద్ధికు మరో చక్కని దృష్టాంతం అన్నారు. స్వాతంత్ర్యం సంపాదించుకున్న దశాబ్దం లోపలే మన దేశం నూనె పరిశ్రమ రంగంలో కొంత వరకైనా అభివృద్ధి సాధించగలిగింది. పశ్చిమ దేశాల నూనె గుత్త సంస్థల కుతంత్రాలను కొంతవరకయినా అధిగమించగలిగింది. ఈ చిన్న నూనె శుద్ధి కర్మాగారమూ వుండేది. ఈ పరిశ్రమకు అవసరమైన పరికరాలు కూడ యీ ఉప ఉత్పత్తులలో ఒకటి. క్రూడాయిల్‌ను శుద్ధిచేసే క్రమంలో లభించిన ప్రొటీన్ పదార్థాలు మనుషుల ఆహారంగా, పశువులమేతగా వస్తువులుగా, పనిముట్లను తయారు చేసేందుకు ఉపయోగిస్తూ వున్న మూల పదార్థం, పినాయిల్, థర్మ్, సర్ఫ్ వంటి శుద్ధి పదార్థాలు వీటిలో కొన్ని. ఎరువుల పరిశ్రమకు అవసరమైన ఫాస్ఫరస్ కూడ యీ ఉప ఉత్పత్తులలో ఒకటి. క్రూడాయిల్‌ను శుద్ధిచేసే క్రమంలో లభించిన ప్రొటీన్ పదార్థాలు మనుషుల ఆహారంగా, పశువులమేతగా

శ్రీ టి. యల్. నరసింహారావు

ఎంతో శ్రేష్ఠమైన నవ్య ఇటీవల కాస్త చేతులు కనుగొన్నారు. ఈ ప్రొటీన్లను విస్తారంగా ఉత్పత్తిచేసి నాణ్యత స్థిరంగా వుండేటట్లు చేస్తే ప్రపంచంలో నానాటికీ మరింత గుర్తుగా పరిణమిస్తూ వున్న ఆహార సమస్యకు సమర్థవంతంగా పరిష్కరించవచ్చునని భావించబడుతూ వుంది.

నలుసుపాలుకులుచెసినద్రోహం

కాని, మన దేశాన్ని రెండు శతాబ్దాల పాటు ఏలిన బ్రిటిష్ వలసవాదులు మన దేశంలో ప్రధానమైన యిరవై పరిశ్రమలన్నిటినలానే, నూనె పరిశ్రమనుకూడా తీరని ద్రోహం చేశారు. బ్రిటిష్‌వారు వెళ్ళిపోయే నాటికి మన దేశంలో అస్సాం ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న నూనెబావులు, ఒకే ఒక చిన్న నూనె శుద్ధి కర్మాగారమూ వుండేవి. నీటి నుంచి ఏటా దాదాపు 6 లక్షల టన్నుల నూనె మాత్రం లభిస్తూ వుండేది. ఈ ప్రాంతంలోని దిగ్బాయ్ నూనె గని మన దేశంలోకెల్లా మెట్టమొదటిది. ఈ చిన్న గని ఏర్పాటు నయినా, మన దేశంలో నూనె పరిశ్రమను అభివృద్ధి పరచే నమూనా బ్రిటిష్ పాలకులు చేసిన పని కాదు. పెద్ద బ్రిటిష్ అధికారి ఒకాయన ఒకసారి యీ ప్రాంతంలో ఏనుగుమీద ఎక్కి అడవులగుండా ప్రయాణం చేస్తూవుంటే ఒక చోట అది బురదలో దిగబడిందట. ఆ బురద నూనె కంపు కొడుతూవుంటే అక్కడ నూనె లభించవచ్చునని భావించాడు. బ్రిటిష్ పాలకులు "డిగ్ బాయ్" (త్రవ్వి చూడండి అబ్బాయిలూ) అంటూ తత్తడవు జరిపారట. అక్కడ ఏర్పాటయిన ఆ మొట్టమొదటి నూనె బావికి 'డిగ్ బాయ్' అనే పేరే స్థిరపడింది. ఇన్మాషెల్, అస్సాం ఆయిల్ - అనే రెండు బ్రిటిష్ కంపెనీలకు యీ ప్రాంతంలో నూనె అన్వేషణ కోసం అరవయేళ్ళ ప్రభుత్వం లైసెన్సు లిచ్చింది. ఈ కంపెనీలు ఆ పరిసరాల్లో దాదాపు వేయి బోర్లు ప్రయోగాత్మకంగా తవ్వకాలు జరిపి, వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసే స్థాయికి నూనె ఎక్కడా లేనేలేదని, విదేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై భారీవడ్డీ భారం తప్పదని భారతదేశానికి గట్టిగా కంపెనీలూ, బ్రిటిష్ పాలకులూ పెద్ద పెట్టున ప్రచారం చేశారు. భారత జాతీయోద్యమ నాయకత్వం ఆ వాదే సూచ పిలగలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం మన దేశాన్ని నూనె విషయంలో దేశ స్వయంకృషి మళ్ళవలసిన విషయంలో దేశ స్వయంకృషి మళ్ళవలసిన విషయం గురించి వివరించింది.

స్వాతంత్ర్యానంతరం

స్వాతంత్ర్యానంతరం కూడా కేంద్ర సంకల్ప రాలపాటు మన దేశంలో నూనె పరిశ్రమ ఎదుగు బొదుగు లేకుండా వుండిపోయింది. మనదేశంలో నూనె గనులేలేవంటూ పశ్చిమ దేశాల గుత్త సంస్థలు సృష్టించిన కట్టుకథ ప్రభావంనుంచి మన శీతం లైతం కడలేక పోయింది. ఈ కాలంలో అస్సాం ప్రాంతంలో మాత్రమే నూనెకోసం మరికొంత అన్వేషణ సాగింది. ఫలితంగా అక్కడే 1958 లో నహర్ కాటియా, 1960 లో మోరాన్ నూనె బావులు వెలిశాయి. 1958 లో భారత ప్రభుత్వం అమెరికాకు చెందిన స్టాండర్డ్ వాక్యూమ్ కంపెనీకి పశ్చిమ బెంగాల్‌లో నూనె అన్వేషణ కోసం లైసెన్సు యిచ్చింది. ఆ కంపెనీ ఏదో కొంత తతంగం సాగించి చేతులు దులుపుకొంది. పాత ప్రచారం యదేచ్ఛగా కొనసాగింది.

కాని నూనె విషయంలో దేశావసరాలు పెరగబోచ్చాయి. ఫర్టిలైజర్సూ, శుద్ధిచేసిన నూనె ఉత్పత్తులనూ దిగుమతి చేసుకొనేందుకు పెట్టే అదనపు ఖర్చులకి భరించరానిదిగా తయారైంది. విదేశీ గుత్త సంస్థలమీద ఆశలు పెట్టుకుంటే మన దేశం ఎన్నటికీ ఈ స్థితినుంచి బైటపడజాలదని ప్రభుత్వం గ్రహించింది.

నవశకారంభం

దేశంలో నూనె, సహజ వాయువు అన్వేషణ కోసం సహాయపడవలసిందిగా భారతప్రభుత్వం 1965 లో సోవియట్ యూనియన్‌ను కోరింది. అడిగిందే తడవుగా సోవియట్ యూనియన్ యిందుకు అంగీకరించింది. ఆ సంవత్సరమే సోవియట్ నూనెపరిశ్రమ ప్రవీణుల మొదటిబృందం మన దేశానికి వచ్చింది. వీరు మన దేశం నలుమూలలా పర్యటించి విస్తృతమైన ఒక భూగర్భ సర్వే పథకాన్ని తయారుచేశారు.

ఈ పథకాన్ని అమలుపరచేందుకు మన దేశానికి పలు రకాల అధునాతన యంత్రాలు కావలసివచ్చింది. అమెరికా పరిశ్రమాధిపతులు వీటికి వివరీతమైన ధరలు చెప్పారు. భారతీయ నూనె, సహజ వాయువు కమిషన్‌కు (ఓ. యన్. జి. సి.) వీటిని సోవియట్ యూనియన్, నూనె పరిశ్రమలో బాగా అభివృద్ధి సాధించిన మరో సోషలిస్టు దేశమయిన రుమేనియా, పశ్చిమ దేశాల కన్నా ఎంతో చౌకగానూ, ఉదారమైన షరతులపైనా సమకూర్చాయి.

అంతేగాక డెహ్రాడూన్‌లో నూనె పరిశోధన మరియు నూనెయేతర ఖనిజాల ప్రయోగశాలను సోవియట్ యూనియన్ మన దేశానికి నిర్మించి పెట్టింది. దీనికి కావలసిన సాధన సంపత్తి అంతటినీ సోవియట్‌యూనియన్ బహుమతిగా యిచ్చింది.

ఆ నాటికి మన దేశానికివున్న నూనె పరిశ్రమ ప్రవీణుల సంఖ్య అతి స్వల్పం. సోవియట్ ప్రవీణులు ఒక పక్క మన దేశంలో నూనె నిక్షేపాల అన్వేషణ కార్యక్రమాన్ని సాగిస్తూనే, భారతీయ నిపుణులకు శిక్షణ కూడా ఇవ్వటం మొదలుపెట్టారు. ఇందుకోగాను ఇస్తూవుండేవారు. ఇందులోగాను ఇస్తూవుండేవారు. ఇందులోగాను ఇస్తూవుండేవారు. ఇందుల

మాలెంపాటి బాల భాస్కరరావు హత్య

మరికొన్ని వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 9

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు ఈరోజు ఉదయం 11 గంటలకు ఆయన స్వగ్రామం నిమ్మగడ్డ - పడకుదురు గ్రామాల మధ్య రోడ్డుపైన దారుణంగా హత్య చేయబడ్డారు.

విజయవాడలో జరుగనున్న ప్రదేశ్ రైతు సంఘ కార్యకర్తల మహాసభలకోసం, తిట్లా యువజన సమితులో పాల్గొనేందుకు విజయవాడకు ప్రయాణమై వస్తుండగా ఈ ఘటన జరిగింది.

12 మంది పరుసైన దేనకత్తులతో, ఇతర మారణాయుధాలతో బాలభాస్కరరావు మీద దాడిచేసి, మెడపైన, భుజంమీద, తల, రాతి, నుదుటిమీద బలంగా వరికి పొడిచి చేశారు. ఆయన అక్కడే అనువులు బాశారు.

ఇటీవలనే మీమీందారుకు లంక భూముల మీద హక్కులేదని హైకోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఆ భూములు కౌలుదారుల తీర ప్రాంతాన వ్యవసాయ కార్మికులకు స్వాధీనమయ్యేందుకు వ్యవసాయ కార్మికులను సమీకరించి లంకభూములలో ప్రవేశపెట్టి వారి హక్కులు సాధనకు ముందుండి పోరు విజయం సాధించారు.

ఈ భూముల నుండి తొలగింపబడిన భూస్వాములు, స్థానిక కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులు మిలాఖత్ అయి ఈ రాజకీయ హత్య జరిపాయి.

ఈ దారుణవార్త విన్నంతనే జిల్లాలోని కాలూకాలోను నలుమూలలనుండి పార్టీ నాయకులు, ప్రజలు హత్య జరిగిన చోటుకు వేలాదిగా వెళ్ళి కడసారి శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు కీ॥ దాసరి నాగభూషణరావు, జిల్లా పార్టీ నాయకులు శ్రీ పోలుమూడి శ్రీహరిరావు, పెద్ద వీరయ్య, అట్లూరి నీలకామయ్య, గొంది వెంకటేశ్వరరావు, చలసాని జగన్నాథరావు, గుంటక వీరభద్రరావు, విజయవాడ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శులు శ్రీయుతులు వెల్లంకి సుబ్బారావు, ఉప్పలపాటి రామమోహన్, జిల్లా యువజనసమాఖ్య అధ్యక్షులు శ్రీ చలసాని రాధాకృష్ణ తదితరులు హత్య జరిగిన చోటుకు చేరుకున్నారు.

ఈ హత్యపై పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ దొర, గుడివాడ డి. యస్. పి. శ్రీ పూర్ణచంద్రరావు, చల్లపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణారావు దర్యాప్తు జరుపుతున్నారు. హత్యపై అనుమానం తీసేందుకు పోలీసు కుక్కలను రప్పించారు.

శ్రీ ఎల్లమందారెడ్డి సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 10

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి తన సంతాప ప్రకటనలో ఇలా తెలియచేశారు:

"కామ్రేడ్ బాలభాస్కరరావు దారుణ హత్య విభ్రాంతిని, మిక్కిలి దుఃఖాన్ని కలిగించినది. ఆయన పీడిత ప్రజల పోరాటాలలో కార్యదక్షుడు నాయకుడు. అనేక వ్యవసాయ కార్మికవర్గ పోరాటాలను, ఇబుందిరాని భూస్వాములకు వ్యతిరేకంగా నడిపి విజయాలను సాధించినవారు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

ఆయన మరణం, రాష్ట్ర ప్రజా ఉద్యమానికి, ముఖ్యంగా వ్యవసాయ కార్మిక ఉద్యమానికి అశనిపాతంలాంటిది.

ఈ మాతుకానికి తలపడిన దుండగులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

శ్రీమతి సరళాదేవి సంతాపం

ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి యీ క్రింది ప్రకటన చేశారు:

"కామ్రేడ్ మాలెంపాటి బాలభాస్కరరావు దుర్మరణ వార్త నాకు మిక్కిలి దుఃఖాన్ని కలిగించినది. ఆయన గొప్ప ప్రజాసేవకుడు. మొదటి నుండి మహిళా ఉద్యమ అభివృద్ధి కోసం ఎనలేని సహాయం చేస్తూవచ్చారు. వారి మరణం వలన మహిళా ఉద్యమానికెంతో నష్టం జరిగిందనుటలో సందేహంలేదు.

వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను."

కె. సదాశివరెడ్డి సంతాపం

ప్రకాశంజిల్లా రైతుసంఘ కన్వీనరు శ్రీ కె. సదాశివరెడ్డి తన సంతాప ప్రకటనలో ఇలా తెలిపారు:

బాలభాస్కరరావు హత్యోదంతం నాకు విభ్రాంతి కలిగించినది. విద్యార్థి దశనుండి యీనాటి వరకు కమ్యూనిస్టుపార్టీలో వీరి కృషి ధైర్య సాహసాలు కొనియాడ దగినవి. పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలను చూరగొన్న శ్రీ భాస్కరరావులేనిలోటు తీర్చలేనిది. వ్యక్తిగా ఆయన సహృదయులు; వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలుపుకుంటున్నాను.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుని సంతాపం

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు బాలభాస్కరరావు మృతికి ఆయన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

నిన్న తరచుగా పట్టా విద్యార్థి యువజన పదమున్నకు హాజరువారాలని అడుగుతో తమ పద్రగ్రామమైన నిమ్మగడ్డనుండి ప్రయాణమయిన కామ్రేడ్ బాలభాస్కరరావుపై మారణాయుధాలతో, కత్తులతో దాడిచేసి దారుణంగా హత్యచేసిన గూండాల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము.

వెంటనే ఈ దారుణ హత్యకు కారణమయిన వారిపై చర్యలు తీసుకొని, అరెస్టు చెయ్యాలని, లేకపోతే పరిస్థితులు విషమించగలవని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

బాలభాస్కరరావుగారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాను.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ పార్టీ శాఖా కార్యవర్గం సంతాపం

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీమాలెంపాటి బాలభాస్కరరావుగారి దారుణ హత్య పట్ల పట్టణ విద్యార్థి ఫెడరేషన్ పార్టీ శాఖ కార్యవర్గం తీవ్రంగా సంతాపాన్ని తెలియచేసింది. వారి కుటుంబానికి తమ గాఢ సానుభూతి తెలిపింది.

మానికొండ సుబ్బారావు సంతాపం

కృష్ణాజిల్లా మార్క్సిస్టుపార్టీ కమిటీ కార్యదర్శి శ్రీ మానికొండ సుబ్బారావు యీ క్రింది ప్రకటన చేశారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కామ్రేడ్ మాలెంపాటి బాలభాస్కరరావు దారుణంగా హత్యచేయబడ్డ వార్త దిగ్భ్రాంతి కల్గించింది. ఇలాంటి హత్యలు అనాగరిక, అటవిక మనస్తత్వానికి ప్రతిబింబం. ఇలాంటి హత్యలను ప్రతి ప్రజాస్వామికవాది ఖండించాలి. దాదాపాటు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన భాస్కరరావు యీ హత్యకు గురైనందుకు నా విచారాన్ని వ్యక్తిస్తున్నాను. వారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు నాయకుల సంతాపం

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయకార్యకర్తలు శ్రీ వి. గంగాధరరావు శ్రీ పోపూరి బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య, శ్రీ సూర్యం తమ సంతాప ప్రకటనలో శ్రీ బాల భాస్కరరావు మృత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని, ఆయన పీడిత ప్రజలకై సాగిన అనేక పోరాటాలలో పాల్గొన్నయోధుడని తెలిపారు.

సంతాప సభ

బెర్లిన్ యువజనోత్సవాలలో పాల్గొన్న శ్రీ చలసాని రాధాకృష్ణ, శ్రీ నారాయణగార్లకు యీ సాయంత్రం గుంటూరు జనక్షేత్ర భవనంపై ఏర్పాటుచేసిన సన్మాన సభను రద్దు చేసి శ్రీ బాలభాస్కరరావు మృతికి సంతాపం తెలుపుతూ నేత జరిపారు.

మండలి సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 9

సామాన్యజీవుల శ్రేయస్సుకు నిర్విరామ కృషిచేస్తున్న సామ్యవాది శ్రీ మాలెంపాటి బాల భాస్కరరావు హత్య వార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందని మాజీ మంత్రి శ్రీ చుండి వెంకటకృష్ణారావు నేడాక ప్రకటనలో తెలియజేశారు.

రాజకీయ నాయకులను హత్యలుచేసే పద్ధతుల వలన దేశం ఎక్కడకు పోతుందో అర్థం కానటంలేదు. ఇటువంటి ప్రయత్నాలు జరుగుతున్నవని తెలిసినకూడా ప్రభుత్వం ముందుగా జాగ్రత్త చర్యలు తీసుకోకపోవటం విచారకరం.

వారి ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక సానుభూతిని తెలుపుతున్నాను.

ఇళ్ళస్థలాల పట్టాల మంజూరు కోరుతూ వినతి పత్రం

విజయవాడ, సెప్టెంబరు 9

ఇళ్ళ స్థలాలు ఆక్రమదారులు ఆసోసియేషన్ తరపున ఇళ్ళ స్థలాలకు పట్టామంజూరు చేయాలని కోరుతూ నేడిక్కడకు వచ్చిన కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీఖోలా పట్నాయక్‌కు వినతి పత్రం అందచేయబడింది.

గతచిన కనుండి నలభై సంవత్సరాలలోపుగా విజయవాడ మునిసిపల్ సరిహద్దుల్లోగల స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకొని కాపురం ముంటున్నామని, మునిసిపల్ నన్నుడు పన్నులు వగైరా చెల్లించుతున్నామని వారా వినతి పత్రంలో తెలిపారు.

అంతేగాకుండా మున్సిపాలిటీ విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యాలుకూడా కలుగజేసిందని తెలిపారు.

ఆ స్థలాలకు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. అప్పారావు వినతి పత్రాన్ని మంత్రికి సమర్పించారు.

ప్రజలలో అనుమానం సృష్టించేందుకై స్వార్థపరశక్తుల యత్నం

శంకర్‌దయాళ్ శర్మ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

సోషలిస్టు సంఘటనల్ని ప్రజల విశ్వాసాన్ని చెరగొట్టేందుకై దేశంలోని సోషలిస్టుశక్తులను దీ బ్బందుకు కొన్ని స్వార్థపర శక్తులు ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు శంకర్‌దయాళ్ శర్మ నేడిక్కడ చెప్పారు.

"సోషలిజంపై పురోగమనం" అనే గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ, ప్రస్తుతం ఎదుర్కొంటున్న కష్టాలను వినియోగించుకుంటున్న స్వార్థపరశక్తులు ప్రయత్నాలు పట్ల కనుగరిగి మెలగవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోషలిస్టుశక్తుల మనస్సుల్లో అనుమానాలు సృష్టించేందుకై స్వార్థపరశక్తులు ఐక్యంగా, భిన్న రూపాలలో ఒకదాని వెనుక మరొకటిగా కృషిచేస్తున్నాయని ఆయన అన్నారు. పాలకవర్గం దొంగ నిలవదారులతో కలిసి ప్రస్తుత తీవ్రతరమవుతున్న సదుపాయ కొరతను సృష్టించిందనే అభిప్రాయం ప్రజలలో కలుగ చేసేందుకై ఆశక్తులు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ డాక్టర్ శర్మ చెప్పారు. కొన్ని శక్తులు తమ్మీద తమ చేతుల్లోకి తీసుకొని, ఆహారధాన్యాల చిల్లర వర్తకం పాపులను తెరిచేటట్లు బలవంతం చేశారని, అటువంటి చర్యలు ప్రమాదకర పరిణామాలకు దారితీస్తాయనే అంశాన్ని వారు గుర్తించడం లేదని అన్నారు.

ప్రతి ఒక్కరూ సోషలిజాన్ని గురించి మాట్లాడుతున్నారనీ, కాని ప్రసంగాలవల్ల ప్రజలకు ఆసక్తి లేదనీ అన్నారు. ప్రజలు తమకు చేసిన లాభాలను అమలు పరచవలసిందిగా కోరుతున్నారనీ, వాటిని అమలు పరచవలసిన తరుణం ఆసన్నమైందనీ చెప్పారు.

బాధ్యతలను స్వీకరించడంలో ప్రజలు ఆసక్తి ప్రదర్శించకపోవడమే సోషలిస్టు వర్గంలో ఒక ఆందోళనకు తయారైందని అన్నారు. ప్రజలు బాధ్యతను స్వీకరించకపోతే, తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కోవలసి వుంటుందని చెప్పారు.

ఇటీవల జంటనగరాలలో చౌకడిపో నొకదానిని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తనిఖీ చేస్తున్నప్పటి దృశ్యం

పాత్రికేయుల 3వ వేతనసంఘం ఏర్పాటుపట్ల

ఐ.ఇ.యన్.యస్. వ్యతిరేకత : కేంద్ర మంత్రి గుజ్రాల్ విమర్శ

చండీఘర్, సెప్టెంబర్ 9

పాత్రికేయులకు మరో వేతన సంఘం ఏర్పాటును ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ వ్యతిరేకించడం అన్యాయమని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు అన్నారు.

శ్రీ గుజ్రాల్ నేటి సాయంత్రం పత్రికల వారితో మాట్లాడారు.

ఈ సమస్యపై సొసైటీ తీసుకొన్న వైఖరి పట్ల ఆశ్చర్యం ప్రకటించారు.

వేతనసంఘం ఏర్పాటు చేసేటప్పుడు తమ వాదనలు వినడానికి వీరికి అవకాశం కల్పిస్తున్నాముకదా అని గుజ్రాల్ అన్నారు.

వేతన సంఘం ఏర్పాటుచేసే విషయం మానవతా దృష్టితో చూడాలి.

ఎప్పుడు వేతన సంఘం ఏర్పాటు చేస్తారన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ ఈ విషయం నిర్ణయించవలసింది పూర్తిగా కార్మిక శాఖ అని అన్నారు.

పాత్రికేయుల కోర్కెలను వక్రీకరించకుండా చూడాలని మాత్రం మంత్రి అన్నారు.

నిన్న బెంగుళూరు సమావేశంలో ఐ.ఇ.యన్. యస్. వేతన సంఘం ఏర్పాటు ప్రతిపాదనలను వ్యతిరేకించారు.

వర్కింగ్ జర్నలిస్టులకు 3వ వేతన సంఘం

రఘునాథరెడ్డి వివరణ

కొత్తగూడెం, సెప్టెంబరు 9

వర్కింగ్ జర్నలిస్టులకు మూడవ వేతన సంఘాన్ని నియమించడంపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని త్వరలో ప్రకటించగలదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల 18 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుందన్నారు.

పత్రికల అభివృద్ధికి కారకులైన జర్నలిస్టులను రిట్రెంచ్ చేయవద్దని పత్రికల యాజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, న్యూస్‌ప్రింట్ కోటాలో కొరతకారణం చేత పెరిగిపోవుటవల్ల పత్రికల యాజమాన్యం, వర్కింగ్ జర్నలిస్టులను పని నుండి తొలగించేందుకు ఉపయోగించే అవకాశముందని ఆయనన్నారు.

మెఫారిర్ విలేకరుల సర్వీస్ పరిస్థితిని మెరుగుపరచాలని ఆయన కోరారు.

విజయవాడ నీటి సరఫరాను మెరుగుపరచేపథకం

భోలా పట్నాయక్ శాస్త్రిచే ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 9

విజయవాడ నీటి సరఫరాను మెరుగుపరచే పథకానికి కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ భోలాపట్నాయక్ శాస్త్రి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకానికి రు. 219 లక్షలు ఖర్చవుతుంది.

మంచినీటి సరఫరాలో పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యతఇవ్వబడుతుందనిఆయనచెప్పారు.

రక్షిత నీటి సరఫరా ద్వారా అనేక జబ్బులను నివారించవచ్చునని ఆయన అన్నారు.

'మరో రెండురోజులు శాసనసభను పొడిగించాలి'

బతుకమ్మకోరా డిమాండు

భావనగర్, సెప్టెంబర్ 9

అక్టోబరు 1 వ తేదీ ప్రారంభం కానున్న గుజరాత్ శాసనసభ సమావేశాన్ని మరో రెండు రోజులు పొడిగించాలని కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బతుకమ్మకోరా నేడు డిమాండు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయి పటేల్‌కు ఆయన ఒక లేఖ రాశారు.

ఆ లేఖలో రాష్ట్రంలో వరదల మూలకంగా సంభవించిన నష్టాన్ని ఆయన దృష్టికి తెస్తూ, శాసన సభ్యులపై విశ్వాసముంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోదలచిన సహాయక చర్యలను నిర్వహించాలని ఆయన కోరారు.

శాసనసభకే నియమించబడిన భూ సంస్కరణల చట్టం పరిశీలక కమిటీని కొత్త మంత్రివర్గం అజ్ఞాతంగా వుంచివేసిందని, ముఖ్యమైన సెకండరీ విద్యా చట్టం, కొత్త ట్రస్టు చట్టం ఏదోఒక దశలో నిలిపివేయబడ్డాయని ఆయన తెలిపారు.

అలాంటి ముఖ్యమైన చర్యలు నిర్వహించాల్సి వుండగా శాసనసభకు కేవలం 10 రోజుల కాలపరిమితి విధించడం అర్థంలేదని ఆ లేఖలో ఆయన తెలిపారు.

రేపటివరకు వుంటుంది.

అలీన దేశాలకు శాశ్వత సచివాలయాన్ని ఏర్పాటుచేయాలని అల్జీరియా, కొన్ని ఆఫ్రో ఆసియా దేశాలు మొదటినుండి కోరుతున్నాయి. ఈ ప్రతిపాదనను భారత్, యుగోస్లావియాలు వ్యతిరేకిస్తున్నాయి.

ఎ. ఐ. సి. సి. కి తీర్మానాలు

(ఐ. పి. ఎ)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

సెప్టెంబర్ 14 నుండి లక్నోలో ప్రారంభించనున్న ఎ.ఐ.సి.సి.కి సమర్పించేందుకు రెండు తీర్మానాలను, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నియమించిన 8 మంది సభ్యుల ఉప సంఘం నిర్ణయించింది.

ఒకటి ఆర్థిక పరిస్థితిపైన, మరొకటి భారత - పాక్ సంబంధాలపైన తయారు చేస్తారు.

ఉపరాష్ట్రపతి శ్రీ స్వరణ్‌సింగ్ స్వదేశం వచ్చిన తరువాతగాని విదేశీ వ్యవహారాలపై తీర్మానాన్ని రూపొందించరు.

ఆర్థిక పరిస్థితిపై తీర్మానం తయారు చేయడంలో ఉపసంఘ సభ్యులు నానా తంటాలుపడుతున్నారు. ఎందుకంటే విద్యుత్ టోకువ్యాపారం స్వాధీనంపై తమ వైఖరి స్పష్టం చేయవలసి వుంటుంది. ఎ. ఐ. సి. సి. లో తీవ్ర సమస్యపై తర్జన భర్జనలు జరుగుతాయి.

ఆర్థిక పరిస్థితిపై తీర్మానం చేసేటప్పుడు ఉపసంఘం రెండు పత్రాలను ఆధారంగా తీసుకొంటుంది.

ఒకటి ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ అందచేయాల్సివుంటుంది. ఆయన స్థూలంగా ఆర్థిక పరిస్థితిని వివరిస్తారు. మరొకటి వ్యవసాయమంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తయారు చేస్తారు.

ఆయన దేశంలోని ఆహార పరిస్థితిని వివరిస్తారు. అయితే యీ రెండూ పూర్తి కాలేదు.

కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీచంద్రజిత్ యాదవ్ కన్వీనరుగావున్న ఉప సంఘంలో కేంద్ర మంత్రులు చవాన్, జగజీవన్‌రామ్, డి. పి. ధార్, సుబ్రహ్మణ్యం ప్రభృతులున్నారు.

హైద్రాబాద్‌లో రాజకీయ పాఠశాల

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

కేంద్ర రాజకీయ పాఠశాల హైద్రాబాద్‌లో ఈనెల 15 వ తేదీన ప్రారంభం అవుతుంది. ఆయాప్రాంతాల నుండి పాఠశాలకు హాజరయ్యేవారి నిర్ణయించబడినవారు తప్పనిసరిగా 15 వ తేదీ మధ్యాహ్నానికి హైద్రాబాద్ చేరుకోవాలి.

ఎవరైనా నిర్ణయించబడిన విద్యార్థులు భటిండాలో జరిగే రైతు సహకార సభకు వెళుతున్న పక్షంలో వారి బదులు ప్రత్యామ్నాయంగా యితరులను పంపించవలసిందిగా రాష్ట్రకమ్యూనిస్టు సమితి కార్యవర్గం తరపున శ్రీ పి. విజయకుమార్ కోరుతున్నారు.

సమగ్రమైన భాషా విధానం

కేంద్రానికి రాష్ట్రీయ అధికార భాషా సదస్సు విజ్ఞప్తి

హైద్రాబాదు, సెప్టెంబరు 9

కేంద్రం సమన్వయమైన, సమగ్రమైన భాషా విధానాన్ని రూపొందించాలని నేడిక్కడ జరిగిన అధికార భాష రాష్ట్రీయ సదస్సు తీర్మానం చేసింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు నేడు ముగిసింది.

హిందీతోపాటు అన్ని ప్రాంతీయ భాషలను అభివృద్ధిచేసే బాధ్యత కేంద్రానికి వుందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటును తీసుకోవలసి వుందని సదస్సు తెలియజేసింది.

అన్ని భారతీయ భాషలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ఒకప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరింది.

అధికార భాషల విషయమై రాష్ట్రాలు అనేక చట్టాలను తెచ్చినప్పటికీ, వాటిని అమలు చేయటంలో ఏ మాత్రం పరిణామం సాధించలేక పోయాయని సదస్సు అభిప్రాయపడింది.

అధికారభాష చట్టంలో పేర్కొన్న రీతిగా రాష్ట్రీయ ప్రభుత్వం వెంటనే ఒక కమిషన్ నియమించాలని, ఇంత వరకు అధికార భాష అమలులో సాధించిన పురోగతిని సమీక్షించి, పూర్తిగా అమలు జరగడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

తెలుగును అధికార భాషగా పరిపాలన సంబంధంగాను, లెజిస్లేచర్‌లోను, కనీసం సబార్డినేట్ కోర్టులలోను ప్రారంభించాలని కోరింది.

కాంపాంగ్‌చామ్ విముక్తి

నాంపెన్, సెప్టెంబరు 10

కాంబోడియాలోని మూడో పెద్ద పట్టణమైన కాంపాంగ్‌చామ్ 97 గంటల తరువాత అదీ నేటి వరకు వున్నట్లు కాంబోడియా విముక్తి దళాలు ప్రకటించాయని జెకోస్లొవేకియా వార్తాసంస్థ పెకిన్ తెలియచేసింది.

విముక్తి దళాల పట్టణంలో తమ స్థావరాలలో నిలదొక్కుకొన్నాయి. కాంపాంగ్‌చామ్‌కు ఎక్కువ సైన్యాలను తరలించడం, పై మానిక దళాలు బాంబుదాడి జరపడం చేసినట్లు కాంబోడియా ప్రభుత్వం ప్రకటించింది.

నాంపెన్ రంగంలో కీలక పోరాటం జరుగుతున్నట్లు వార్తలు అందాయి.

ఇరిగేషన్ పథకాలకు రెట్టింపు కేటాయింపు

గొల్లపూడి పంపింగ్‌స్కీమ్ ప్రారంభోత్సవంలో డాక్టర్ కె. యల్. రావు ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 10

గొల్లపూడి పంపింగ్ స్కీము (రెండవ దశ) కార్యక్రమానికి కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేటి పుష్కరం ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడికి 10 కిలోమీటర్ల దూరంలో వున్న నున్నలో యీ ఉత్సవం జరిగింది.

దేశంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి నాల్గవ ప్రణాళికలో కేటాయించిన మొత్తంకంటే ఐదవ ప్రణాళికలో రెట్టింపు మొత్తాలు ప్రభుత్వం కేటాయిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని త్వరలో పూర్తిచేయడానికి ఇంజనీర్లు చేసిన కృషిని డాక్టర్ రావు ప్రశంసించారు. వెంటనే మంచినీటి పథకం ప్రారంభించబడుతుందనీ, అందుకు కాలువలు త్రవ్వవలసియనీ, అయితే గ్రామస్థుల సహకారంతో దీనిపూర్తయితే యీ కార్యక్రమం నిర్వహించబడుతుందని నున్న గ్రామస్థుల తరపున వచ్చిన రాయబార వర్గానికి సమాధానంగా చెప్పారు.

ఉద్యుచ్ఛక్తి ఇంజనీర్ల సమ్మెను ఆయన ఖండించి, విద్యుచ్ఛక్తి సరఫరాలో వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఇంజనీర్లు అటువంటి చర్యలకు పూనుకోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

అంతకు ముందు చీఫ్ ఇంజనీర్ (సి. డబ్ల్యు. ఆర్.) శ్రీ డి. సత్యనారాయణ 1973 మార్చిలో పంపింగ్ స్కీమ్ రెండవదశ కార్యక్రమం ప్రారంభించబడిందని, ఆగస్టు మధ్యలో పూర్తయిందనీ, యీ రెండవదశ వలకానికి రు. 8.4 లక్షలు వ్యయం అంచనా వేయబడిందనీ అన్నారు.

సుమారు 8 వేల ఎకరాల ఆయకట్టుకు యీ పథకంవల్ల నీరులభిస్తుందనీ, తూనికం క్రింద 6 మేజరీ డామ్‌లు, 9 కాలువలు త్రవ్వబడినట్లు తెలిపారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు కూడా ప్రసంగించారు.

నూనెపాం కొండింగ్ ఇంజనీరు శ్రీ యస్. కె. యస్. హుసేన్ వందనసమర్పణచేశారు.

కె. సి. పంత్‌కు మాతృవియోగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

పండిట్ గోవిందవల్లభ్ పంత్ సోదరి శ్రీమతి కళావతిపంత్ ఈరోజు ఉదయం యిక్కడ కన్నుమూశారు. ఆమె చనిపోయినప్పుడు 68 సంవత్సరాలు. హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ ఆమె ఏకైక కుమారుడు. ఆమెకు మరో ఇద్దరు కుమార్తెలున్నారు.

జోహార్లు

[1 వ పేజీ తరువాయి]

చూసి నిశ్చేష్టులమయ్యాం" అని తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ ఒక సందేశంలో తెలిపారు.

ఆయన భార్యా పిల్లలకూ, కామ్రేడ్స్‌కూ తూర్పు గోదావరి కమ్యూనిస్టులు హృదయ పూర్వక సంతాప సానుభూతులు అందజేస్తున్నారు అని అన్నారు.

ఈ దారుణ రాజకీయ హత్యను ప్రజాతంత్ర వాదులంతా తీవ్రంగా నిరసించాలనీ నేరానికి పాల్పడిన వారిని కనుగొనాలనీ కోరారు.

గురుమూర్తి సంతాపం

విశాఖపట్నం, సెప్టెంబర్ 10

కీడితప్రజలపక్షన అహరహంలాగా నిలిచిన భాస్కరరావు హత్యా వార్త దిగ్భ్రమ కలిగించిందని విశాఖజిల్లా కమ్యూనిస్టుసమితి సహాయకార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి తెలిపారు.

ఇలాంటి ఘోర కృత్యాలు జరుగుతూంటే ప్రభుత్వం మౌనస్తున్న అనర్థాన్ని గురుమూర్తి నిరసించారు.

పిల్లలమర్రి సంతాపం

విజయవాడ, సెప్టెంబర్ 10

జమీందారీ వ్యతిరేక పోరాట యోధుడు శ్రీ భాస్కరరావు మృతిపట్ల ప్రదేశ్ రైతు సంఘ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ దిగ్భ్రాంతి ప్రకటించారు.

పేద రైతాంగం ఒక మహా తేజ నాయకుడినీ, ఒక గొప్ప సేవకుణ్ణి కోల్పోయిందన్నారు. భాస్కరరావు కుటుంబానికీ, కామ్రేడ్స్‌కూ ఆయన సానుభూతి వెల్లడించారు.

గుంటూరు 19 వ వార్డు కమ్యూనిస్టుశాఖ సంతాపం

గుంటూరు, సెప్టెంబరు 10

పాత గుంటూరులోని 19 వ వార్డు కమ్యూనిస్టు పార్టీ శాఖ సమావేశం శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు మృతికి సంతాపాన్ని తెలియజేసింది.

గత రాత్రి జరిగిన మహిళా సంఘ సమావేశం శ్రీ బాలభాస్కరరావు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ తీర్మానించింది.

కోస్తా ప్రాంతంలో చెదురు మదురుగా వర్షాలు

మద్రాసు, సెప్టెంబరు 10

ఆంధ్ర కోస్తా ప్రాంతంలోను, తెలంగాణాలోను రేపు సాయంత్రంలోపల చెదురుమదురుగా జల్లులు పడవచ్చునని వాతావరణ పరిశోధన కేంద్రం తెలియచేసింది.

మైసూరు కోస్తా ప్రాంతంలోను, కేరళలోను భారీ వర్షాలు పడవచ్చు. మిగతాచోట్ల చెదురు మదురుగా వర్షాలు పడవచ్చునని తెలిపింది.

యూసఫ్‌ఎల్ - సెబీ తిరిగి ఎన్నిక

ఆఫ్రో - ఆసియా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా

అల్మాఆటా, సెప్టెంబరు 9

ఆఫ్రో - ఆసియా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా యూసఫ్ ఎల్ - సెబీ నేడిక్కడ తిరిగి ఎన్నికయ్యారు.

శ్రీ సుభాష్ ముఖర్జీ (భారత్) అల్ ఫ్రెడ్ లాగూమా (దక్షిణాఫ్రికా)లు సహాయ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

గత 5 రోజుల నుండి ఇక్కడ

కాశయ్య ముఠా గూండాయిజం

కొత్తగూడెం, సెప్టెంబరు 8

ఖమ్మం జిల్లా, కొత్తగూడెం పట్టణంలో స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీ చేకూరి కాశయ్య గూండాల దౌర్జన్యం మితిమీరి పోతున్నది.

1972 సంవత్సరములోఎన్నికల సందర్భముగా శ్రీ కాశయ్య గూండాలు గ్రామాలలో బస్తీలలో జరిపిన గుండాయిజాన్ని ప్రతివారు అసహ్యించుకున్నారు. మరలా యీ మధ్య కాలంలో తమ గూండాల ద్వారా దాడులు ప్రారంభించారు.

గూండాలు సుమారు వందమంది వరకు బయలుదేరి ఎర్రగుంటకు అర్ధరాత్రివేళ బాగా తప్పుతాగి, కర్రలు, బైనులు, కత్తులు, గొడ్డళ్ళు జరిపెలతోసహా వెళ్ళి ఎర్రగుంట గ్రామస్థులపై దాడి జరిపారు. స్త్రీలను లాగారు. వెంటనే ప్రజలు సమీకృతులై గూండాలను త్రిప్పికొట్టారు.

ఈ గూండాలు కొత్తగూడెం తిరిగివచ్చి కొన్ని వారాలపాటు ఎవరికంట పడకుండా తిరిగారు.

ఇదే కాశయ్య, గూండాలు వందమంది లాటీలు, కత్తులతో 9-8-1973 రాత్రి శ్రీ నిహెచ్. యల్. యన్. శాస్త్రి యింటి పై దాడిజరిపి, ఇల్లంతా నానాబీభత్సం చేశారు. శ్రీ శాస్త్రిని రోడ్ మీదికి లాగుకొనివచ్చి తీవ్రంగా కొట్టారు.

అరనిమిషంలోనే ఇదంతా చితుకబడాడు. తరువాత కొన్ని వారాలపాటు గూండాలు కంటికి గూడా కనిపించకుండా పారిపోయారు.

పట్టణ యువజన సమాఖ్య సభ్యులు శ్రీ దేవయ్య నినిమా టూస్టుండగా 1-9-73వ తేదీ కాశయ్యగూండాలు ముప్పదిమంది బయటకు లాగుకొని వచ్చి, చితుకకొట్టారు. మరుసటి రోజున సంతవద్ద యున్న యువజన సమాఖ్య సభ్యులను యీ గూండాలు తరిమికొట్టారు. ఇవి యీ గూండాలు జరుపుతున్న దాడులకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. కొత్తగూడెంలో ప్రజా సేవాదళం, పట్టణ యువజన సమాఖ్య సభ్యులు, కమ్యూనిస్టుపార్టీ వారు ఎవరుగూడా పుండరాదని, ప్లాను ప్రకారంగా శ్రీ కాశయ్య దాడులు జరిపిస్తున్నారు.

శ్రీ ఏ. వి. నరసింహారావు తన చేతిలో యున్నాడని, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ పి. వి. నరసింహారావుగారి మనిషని, తనకు ఎలాంటిభయం లేదని, తమపై ఎన్నిసేసులు పెట్టినా ఎవరుకూడా ఏమీ చేయలేరని శ్రీ కాశయ్య మీటింగులలో చెప్పుతున్నారు.

పై జరిగిన ప్రతి గొడవలలో పోలీసు డిపార్టుమెంటువారికి దరఖాస్తులు పెట్టుకున్నా కాశయ్య గూండాలపై ఎలాంటి చర్యా తీసుకోలేదు.

శ్రీ కాశయ్య గూండాలపై పోలీసువారు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, లేని యెడల జరుగబోయే పరిణామాలకు పోలీసువారు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని పై సంఘటనలను వివరిస్తూ పట్టణ కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటనలో హెచ్చరించింది.

విద్యార్థుల సామర్థ్యం అంచనా

శ్రీ రాజగోపాల్ ప్రసంగం

ఏలూరు, సెప్టెంబర్ 10

విద్యార్థుల శక్తిసామర్థ్యాలను విలువకట్టుటకై అర్థవంతమైన, నమ్మకమైన పద్ధతిని రూపొందించాలని, డి. చెన్నన్న విధానాన్ని రద్దు చేయడం వల్ల నష్టం కలుగకూడదని, విద్యార్థులు ఈ సమాజంలో ఏ ఏ అంతస్తుకు చెందిన వారో, ఎటువంటి వాతావరణమున్నవో ఉపాధ్యాయులు తెలుసుకుని అందుకు అనుకూలమైన దూరదృష్టిని, టెక్నిక్‌ను అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఏ. రాజగోపాల్ అన్నారు.

ఈ నెల 8 వ తేదీన యిక్కడ ఆయన మూడురోజుల రాష్ట్ర స్థాయి వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కోస్తా ప్రాంతానికి చెందిన జిల్లాల విద్యాధికారులు, పరిషత్తుల డిప్యూటీ సెక్రటరీలు, స్కూళ్ళ గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లు, విద్యావేత్తలు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డి. ఏ. బి. శ్రీ వి. రామచంద్రన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ డి. చెన్నన్న ఆకస్మికంగా రద్దు పరచడంవల్ల విద్యార్థుల శక్తిసామర్థ్యాలను విలువ కట్టడానికి, దోరదనపద్ధతిని మేరుగుపరచే ప్రత్యామ్నాయ మార్గం చెతకవలసిన అవసరం ఏర్పడిందన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఏ. దానియేలు తమ ప్రసంగంలో విద్యార్థులు పాడవడానికి కారణం సమ్మెలు సాగించి, శిక్షణను చెడగొట్టినవి ఉపాధ్యాయులే నని ఆరోపించారు.

రిక్షా కార్మిక యూనియన్ సమావేశం

నిడామూబాదు, సెప్టెంబరు 8

ఈ నెల 2 వ తేదీన నిడామూబాదు రిక్షా కార్మిక యూనియన్ సమావేశం జరిగింది.

ఏ.ఐ.టి.యు.సి. నాయకత్వాన కార్మిక సంఘాలు సమర్థవంతంగా పని చేస్తున్న విధానాన్ని, కార్మికవర్గ ప్రయోజనాలను అడ్డుకొనాలనుకున్న తీరును కామ్రేడ్ శ్రీ నయ్యర్ హుస్సేన్ వివరించారు.

ఈ సమావేశానికి 350 మంది రిక్షా కార్మికులతోపాటు వివిధ ట్రేడ్ యూనియన్లకు చెందిన నాయకులు హాజరయ్యారు.

ఈ క్రింది వారు ఆఫీసు బేరర్లుగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు యన్. యన్. బిగాయత్ (అధ్యక్షులు), నయ్యర్ హుస్సేన్ (ఉపాధ్యక్షులు), జి. వెంకటరెడ్డి (కార్యదర్శి), డి. గోవిందరెడ్డి (కోశాధికారి)పాషా (సహాయ కార్యదర్శి) మరో ఏడుగురు కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

మధిరలో ఎరువుల స్వాధీనం

మధిర, సెప్టెంబరు 10

ఈ నెల 6, 7, 8 తేదీలలో ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు 100 బస్తాల ఎరువులను పట్టివేశారు. డిప్యూటీ తహసీల్దారు వానిని స్వాధీనం చేసుకొన్నారు.

ఈ పటివేత కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి, తాలూకాసమితి సభ్యులు శ్రీకంభంపాటి రామకోటి, యువజన నాయకులు శ్రీ బి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకొన్న ఎరువులను కంట్రోల్ ధరలకు అమ్మాలని కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలు కోరుతున్నాయి.

తూకవురాళ్ళు పట్టివేత

ఒక కిలోటు అని చెప్పబడుతున్న 8.75 కిలోల నాటురాయిని ఉపయోగించుచుండగా చూచిన వారు యిచ్చిన సాక్ష్యధారాలపై, కొన్నటు అమ్మిన శ్రీ యర్లపల్లి వెంకట సర్వయ్య రిటోర్టు ఆధారంగా మధిర మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీ తుమ్మలపూడి దుర్గయ్య, నర్సింహయ్యం దుకాణముల నుండి దొంగ తూకపు రాళ్ళను స్వాధీనం చేసుకొన్నారు.

అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

అనకాపల్లి, సెప్టెంబరు 6

పేటలలో, గ్రామాలలో సభలు జరిపి తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహ శిబిరం నడుపుటకు అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

అధిక దరలకు, అవకతవక సంపత్తికి కారణభూతమైన లంచగొండి అధికారులకు, బ్లాక్ మార్కెట్ దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడాలని, లోక వ్యాపారం ఆరోయానికి, శేషనింగ్ అమలుకు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు ఆందోళనను ఉధృతం చేయాలని యీ సమావేశం నిర్ణయించింది.

ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక బాక డిపో పెట్టి కిలో బియ్యం రూపాయికి కిలో మానె 5 రూపాయలకు అమ్మించాలని డిమాండ్ చేసింది.

కోట, చెందోడు, వాకాడు గ్రామాలలో బియ్యం అమ్మకం

గూడూరు, సెప్టెంబరు 5

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా కోట గ్రామంలో ఆగస్టు మొదటివారం అఖిలపక్ష అధికధరలనిరోధకకమిటీ ఏర్పడినదానినుండి యిప్పటికి 2½ బస్తాల మొలగొలుకులు కిలో రూపాయి చొప్పున కోట, చెందోడు గ్రామాలలో అమ్మించారు.

ఈ కమిటీ కార్యకర్తలు ఈ నెల 1 న గూడూరులో సబ్‌కలెక్టరును కలుసుకొనగా వాకాడు, కోట, చెందోడు గ్రామాలకు దఫాకు 9 క్వింటాళ్ళ చొప్పున మొలగొలుకులు సప్లయి చేస్తామన్నాడు. కిలో రూపాయి 3 పైసల చొప్పున అమ్మమని అర్డరు వేశారు. దర్శి శ్రీ భద్రావధాని తెలియజేశారు.

ఆంధ్రప్రాంత బోట్లు

మద్రాసుకు సరుకులు ఎగుమతికి అనుమతి

నెల్లూరు, సెప్టెంబరు 8

బకింగ్‌హామ్ కాలువ రిపేర్లు పూర్తయి, సెప్టెంబరు 15 న ఆంధ్ర ప్రాంత బోట్లు మద్రాసుకు సరుకులు ఎగుమతి చేయుటకు ప్రభుత్వం అనుమతించింది.

కాని మద్రాసు ప్రభుత్వం కూడా వాళ్ళ ప్రాంతంలోని బకింగ్‌హామ్ కాలువను యిప్పుడు రిపేరు చేయుటం ప్రారంభించింది. దీనివల్ల ఆంధ్ర ప్రాంత పడవలు 'వుడ్ వార్ఫ్' వరకు పోయేందుకు వీలులేదు. ఆ ప్రాంతంలో రిపేర్లు సుమారు రెండేళ్ళకుగాని పూర్తి కావు.

అందువల్ల బోటు యజమానుల సంఘ అధ్యక్షులు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ జి. ఎ. వద్దనాభయ్య, పరికొండలు మద్రాసు ప్రభుత్వం వారిని కలుసుకొని ఎన్నూరు రైల్వేస్టేషన్, ఎన్నూరు దగ్గరున్న బకింగ్‌హామ్ కాల్వ నౌక్ లాకు మధ్యనున్న కాలువ దక్షిణపు ఒడ్డును చదునుచేసి పడవలు నిలుపుటకు, సరుకులు దిగుమతి చేయుటకు తగిన సౌకర్యాలు కల్పించాల్సిందిగా కోరారు. ఆ ప్రదేశంలో మంచినీటి సౌకర్యం లేనందున, తాత్కాలికంగా కొన్ని వసారాలు వేయించి, రాత్రికు బంధోస్తు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

దీనిపై బకింగ్‌హామ్ కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంటు ఇంజనీరు సెప్టెంబరు 15 వ తేదీలోగా పై సౌకర్యాలు కలుగచేయుటకు అంగీకరించారు.

రాఫిల్ డ్రా వాయిదా

హైదరాబాదు, సెప్టెంబరు 7

1973 అక్టోబరు 3వ తేదీన జరుగవలసిన హైదరాబాదు సనత్‌నగర్‌లోని నెయింత్ థెరెస్సా ఆసుపత్రి రాఫిల్ డ్రాను ఆరు నెలల పాటు పొడిగించటానికి అనుమతి లభించిన దృష్ట్యా డ్రా 1974 ఏప్రిల్ 9న గానీ, అంతకు ముందుగానీ జరుగుతుందని నిర్వాహకులు ప్రకటిస్తున్నారు.

గిరిజన కార్పొరేషన్ షాపునుండి బియ్యం అక్రమ రవాణా

పోలవరం, సెప్టెంబరు 8

ఈ నెల ఆరవ తేదీన గిరిజన కార్పొరేషన్ షాపు నుండి అక్రమంగా రవాణా అవుతున్న బియ్యాన్ని ఇక్కడి వ్యవసాయ కాలేజి డిమాన్‌స్ట్రేటరు ఆఫీసు నుంచి చెక్ పోస్టు ఆర్. ఐ. పెట్రోల్ పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కోనేటి భద్రావధానం స్వాధీనం చేయించారు.

ఈ బియ్యం పోలవరం సమితి అధ్యక్షులు శ్రీ విశ్వనాథరెడ్డి కని వి. యల్. రమ్యస్టేట్ మెంటు యిచ్చారు. ఈ బస్తాలు రవాణాకు లేదా కొనుగోలు చేసినట్టు బిల్లులేదు.

గిరిజనుల పేరుతో ఉపయోగించుకుంటున్న తీరును జిల్లా కలెక్టరు దృష్టికి, గిరిజన వెల్‌ఫేర్ డైరెక్టరు రాజమండ్రికి పోలవరం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ భద్రావధానం తెలియజేశారు.

ఫారెస్టు గార్డుల లంచాల బెడద

దర్శి, సెప్టెంబరు 9

ప్రకాశంజిల్లా దర్శి తాలూకాలో ఆవుమంద చౌటపాలెం, నాంచారవరం, ముష్టగంగవరం, నాయుడుపాలెం, కల్లూరు, కాకీపురం వగైరా గ్రామాలు ఫారెస్టు హద్దులలో వున్నవి. ఫారెస్టు గార్డు యీ గ్రామాలలో పేలాది మేకలకు ప్రతినెల మేక ఒక్కింటికి ఇరవై అయిదు పైసలు చొప్పున సుమారు రెండు వేల రూపాయలంతమొత్తం వేణ వసూలు చేయుచున్నాడు. ఇవిగాక మూడు మాసముల కొకసారి కేసుల రూపేణ మేక ఒక్కింటికి రూపాయి యిరవై అయిదు పైసల చొప్పున వేలాది రూపాయల వసూలుచేస్తూ, వసూళ్ళు మొత్తమునకు ఏలాంటి రసీదులు యిచ్చుటలేదు.

గనుక ప్రభుత్వంవారు వెంటనే సక్రమ విచారణ జరిపి, యీ ఫారెస్టు గార్డుమీద తగు చర్య తీసుకొనవలెనని పై గ్రామాల రైతాంగమూ, అవులమంద చౌటపాలెం సర్పంచ్ శ్రీ దేవినేని నాసరయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

47 బస్తాల ధాన్యం స్వాధీనం

కందుకూరు, సెప్టెంబరు 9

ఒంగోలుజిల్లా గుడ్లూరు గ్రామంలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న శ్రీ గొల్ల పుల్లయ్య ఇంట్లోగల వడ్లు, బియ్యం, రాగులు తదితర ఆహారధాన్యాలు 47 బస్తాలు యీ నెల 5 న కందుకూరు ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వెంకటయ్య, ఒంగోలు సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దారు శ్రీ యన్. చంద్రశేఖరం స్వాధీనం చేసుకొని గ్రామ మున సబుకు అప్పగించారు.

ఆంధ్ర యూనివర్శిటీ స్నాతకోత్సవం

ఈ నెల 29 న

విశాఖపట్నం, సెప్టెంబర్ 10

ఆంధ్ర యూనివర్శిటీ 48 వ స్నాతకోత్సవం ఈ నెల 29 న సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. గోపాలకృష్ణారెడ్డి తెలియజేస్తున్నారు.

స్నాతకోత్సవానికి ఛాన్సలర్ అయిన గవర్నర్ శ్రీ బండూభాయ్ దేశాయ్ అధ్యక్షత వహిస్తారు. ఛాన్సలర్ ఆహ్వానంపై కేంద్ర రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ స్నాతకోపన్యాసం ఇవ్వడానికి అంగీకరించారు.

మైనారిటీవర్గాల కాంగ్రెస్ మహాసభ

భీమవరంలో

భీమవరం, సెప్టెంబరు 10

పశ్చిమ గోదావరిజిల్లా వెనుకబడిన, బలహీన వర్గాల, మైనారిటీ వర్గాల కాంగ్రెస్ మహాసభ భీమవరంలో చాందీ ఆఫీసులో శ్రీ గూడూరంగారావు అధ్యక్షతన జరిగింది

శ్రీయుతులు దివ్య వెంకటరెడ్డి, పి. చంద్రశేఖరం, బి. తోసన్, కె. జాగేశ్వరరావు, నారమాజా సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. ప్రభుత్వంలో ఉన్న అవినీతిపరులను కొంగిగించాలని వారు కోరారు.

పాఠకుల లేఖలు

పేరుకు చౌకడిపో!

మహాశయా!

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం తాలూకా చిట్టివరం గ్రామంలో వున్న 7500 జనాభాలో 5 వేల మంది ఏరోజు కారోజు కూలి మీద ఆధారపడి జీవించేవారే.

ఇటీవల జరిగిన ఉద్యమంలో భాగంగా ఆందోళనచేసి మా గ్రామంలో ఒక చౌకడిపో నెలకొలిపించుకున్నాం.

కానీ అది పేరుకు మాత్రమేచౌక డిపోగా వుంది. వారానికి 4½ క్వింటాళ్ళు యిస్తున్నారు. దీనివల్ల యిటు చౌకడిపోలోబియ్యం దొరకక, అటు మార్కెట్‌లో కొనలేక ప్రజలు సతమత మవుతున్నారు.

కనుక కనీసం వారానికి 20 క్వింటాళ్ళయినా సప్లయిచేసి సక్రమంగా పంపిణీ అయ్యేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇట్లు,

ఈమన వెంకటసత్యన్నారాయణమూర్తి,
చిట్టివరం యువజన సంఘ కార్యదర్శి.

టైపు విద్యార్థుల యిక్కట్లు

మహాశయా!

షార్ట్‌హ్యాండ్ టైపురైటింగ్ విద్యార్థులవల్ల ప్రభుత్వం ఎంతో ఉదాసీన వైఖరి నవలంబిస్తున్నది. కనీసం వారి విన్నపాలుకూడా వినిపించుకోవటం లేదనే చెప్పాలి.

సంవత్సరానికి రెండుమార్లు జరగవలసిన టైపుపరీక్ష ఒకసారి మాత్రమే జరుపుతున్నారు. పరీక్షలు జరిగేమధ్య మిషన్లు చెడిపోవటం అనేకచోట్ల హామూలైంది. పరీక్షార్థికాల్లు కనీసం మిషన్లు చెడిపోయిన టైమ్ అయినా తిరిగి విద్యార్థికి యివ్వరు.

ఇలాంటి అనేక చిక్కుల్లో శక్తి, సామర్థ్యం వున్న విద్యార్థి కూడా కృతార్థుడు కాలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. కనుక యీ విషయాలన్నీ ప్రభుత్వం గమనించి టైపురైటింగ్ విద్యార్థులను ఇలాంటి చిక్కులకు గురికాకుండా హాదవలసిందిగా కోరుతున్నాను. ఇట్లు

అద్దంకి సాంబశివరావు
కంపాడు, గుంటూరుజిల్లా.

రావురాజ భూషణ సాహిత్య పరిషత్ సమావేశం

భీమవరం, ఫిబ్రవరి 10

శ్రీ రావురాజ భూషణ సాహిత్య పరిషత్ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ భూపతిరాజు రామకృష్ణంరాజు అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

1973-74 సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ భూపతిరాజు రామకృష్ణంరాజు ఉపాధ్యక్షులుగా, శ్రీ తుమ్మలపల్లి లింగరాజు, మేజారి వెంకటప్రభాకరరావు, తదుపర్తి వెంకన్నగుప్త, కార్యదర్శిగా శ్రీ చిక్కన గంగారాజు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ముగ్గురు, ఒక కోశాధికారి, 14 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు.

నవంబర్‌లో వార్షికోత్సవం జరపాలని శ్రీ దేవులపల్లి రామానుజరావు, డాక్టర్ పి. రామరాజాలను ఆహ్వానించుటకు తీర్మానించాడు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ఈ పరిషత్‌ను సాహితీ సంస్థగా గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సభలు - సమావేశాలు

చింతలపూడితాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 13 న చింతలపూడి తాలూకా ఎర్రగుంటపల్లి గ్రామంలో మధ్యాహ్నం 1 గంటకు జరుగుతుంది. రాష్ట్ర యువజనసమాఖ్య అధ్యక్షులు శ్రీ డి. వి. ఎస్. వర్మ, జిల్లా యువజన నాయకులు శ్రీ వి. వి. నారాయణమూర్తి హాజరు అవుతారు.

* * *

నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సభ్యుల, కార్యకర్తల విస్తృత సమావేశం ఈ నెల 14 న నెల్లూరులో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు హాజరవుతారు.



తప్పక చూడండి!
విజయవాడ: విజయాలో!
173 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు: శ్రీనివాస్ - దర్శకత్వం:
వాసరి నారాయణరావు
తారకరామారావు

14-9-73 నుండి ఉదయం ఆటతో ప్రారంభం

ముఖ్యమైన వార్త



నెలకు రు. 10 లు వాయిదా పద్ధతిన ట్రాన్సిస్టరు పొందండి.
వేరు పొందిన "రాక్టీ" 1973-5 సంవత్సరముల గ్యారంటీతో 4 బ్యాండ్లు అల్‌వర్డ్ జపాన్ మోడల్ గోల్డెన్ కాబినెట్, వెదర్ ప్రూఫ్‌గలది. ధర రు. 200/-లకు తగ్గించబడినది. మీ అడ్రసును హిందీలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాస్తూ, మీ ఆర్డరును పంపండి.

ROCKY COMPANY
10/84 Old Rajendra Nagar, New Delhi-60.
DAM/73



శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు
శాలోఫెన్ తలనొప్పి, ఫ్లూ, పంటినొప్పి, ఒళ్ళు నొప్పులకు అతి నిశ్చయంగా, శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇది నిరపాయకరమైనది. శాలోఫెన్ డాక్టరు సిఫారసుచేసే పటువైన ద్రవ్యాలు కలిగియుంది.

వ్యవసాయ రంగం

జొన్న విత్తనాలను అదనులో చల్లాలి

హైద్రాబాద్‌లోను, అక్కడి పరిసర ప్రాంతములలోను జొన్నపంటను నీటిపారుదల సౌకర్యముతో పండించునప్పుడు అక్టోబరు మొదటి, రెండవవారములలో విత్తనములను చల్లినప్పుడే ఎక్కువ పంట పండుతుంది.

మొక్కలను నాటే సమయమును నిర్ణయించుటపై అంతర్జాతీయ సమన్వయీకృత జొన్న అభివృద్ధి పథకముక్రింద రాజేంద్రనగర్ (హైదరాబాద్) లో ఒక పొలములో 1969 రబీ పంటకాలములో పరీక్ష జరుపబడింది.

ఈ పరీక్షలో సి. ఎస్. హెచ్1, - స్వర్ణ అనే రెండురకములను ఒకవారం రోజుల వ్యవధి పుండునట్లు, సెప్టెంబరు 28, అక్టోబరు 5, అక్టోబరు 12, అక్టోబరు 19 మరియు అక్టోబరు 26 తేదీలలో నాటడం జరిగింది. మొక్కలను నాటే సమయములో హెక్టారుకు 60 కి. గ్రా. నత్రజని, 40 కి. గ్రా. భాస్వరాన్లను మరియు 60 కి. గ్రా. పొటాష్‌లనిచ్చే ఎరువులను నేలకు చేయటం జరిగింది. మొక్కలు మోకాలు ఎత్తువరకూ పెరిగినతరువాత ఒకసారి పూత ప్రారంభించుటకు ముందు, వెన్నుబడేసిన తరువాత మరియొకసారి 60 కి.గ్రా. నత్రజనినిచ్చే ఎరువును రెండుభాగములుగా విడదీసి వేశారు. సి. ఎస్. హెచ్ - 1 రకం జొన్నమొక్కలు స్వర్ణరకం మొక్కలంటె బాగా ఎత్తుగా పెరుగుబయేగాక, 3 రోజుల ముందుగా కోతకువచ్చి, చదునగా హెక్టారుకు 14.5 క్వింటాలులు. 13.3 క్వింటాలులు ఎక్కువ జొన్నలను, దంటును ఇచ్చింది.

పై పరీక్షలననుసరించి జొన్న విత్తనములను నాటుటకు అక్టోబరు 5-12 తేదీలు సరియైన సమయమని నిర్ణయింపబడింది.

ఈ రెండు తారీఖులలోనూ విత్తనములను చల్లినప్పుడు సి. ఎస్. హెచ్-1 రకం హెక్టారుకు సుమారు 68 క్వింటాలుల జొన్నలను, స్వర్ణ హెక్టారుకు 51 క్వింటాలుల జొన్నలను ఇచ్చాయి.

ఇతర తారీఖులలో విత్తనములను చల్లినప్పుడు పండినపంటతో పోల్చి చూసినట్లయితే పైనచెప్పిన రెండు తారీఖులలోనూ మొక్కలను నాటినప్పుడు సి ఎస్. హెచ్-1 మరియు స్వర్ణరకములు రెండూ హెక్టారుకు 8 క్వింటాలుల ఎక్కువ పంట నిచ్చాయి.

రాజేంద్రనగర్ (హైదరాబాద్) లోను, ఆ పరిసర ప్రాంతములలోను నీటి పారుదలతో జొన్న పంటను పండించునప్పుడు సి. ఎస్. హెచ్1, మరియు స్వర్ణరకముల విత్తనములను చల్లుటకు అక్టోబరు మొదటి, రెండువారములు అత్యంత అనుకూలమైన సమయమని స్పష్టమౌతుంది.

— ఐ. సి. ఎ. ఆర్.

భాస్వరపు ఎరువును విత్తనము క్రింద వేయాలి

నేల స్వభావము ననుసరించి ఏయే ఎరువులు వేయాలో నిర్ణయించిన తరువాత వాటిని ఎప్పుడు ఎలా వేయాలి? అనే ముఖ్యమైన సమస్యలు రైతులకు ఉత్పన్నమవుతాయి. తగిన ఎరువును తగిన మోతాదులో నేలకు వేయుటతోపాటు వాటికి అదనులో సరియైన పద్ధతిలో వేయుట ముఖ్యము. భాస్వరపు ఎరువును పంటలకు వేయునప్పుడు పై విషయములు దృష్టిలో వుంచుకోవాలి.

సాధారణముగా పంట వేసిన భాస్వరపు ఎరువు నుండి 20 నుండి 30 శాతం వరకు మాత్రమే భాస్వరమును గ్రహించుతుంది.

భాస్వరపు ఎరువులను వేయుటకు రెండు పద్ధతులను అవలంబించవచ్చును. 1 ఎరువులను వెదజల్లుట, 2. ఎరువులను విత్తనమునకు దగ్గరగా వేయుట. విత్తనమునకు దగ్గరగా ఎరువును వేయుటవలన దాని మొక్కలు సులభముగా గ్రహించుతాయి. నాయమొక్కలు భాస్వరమును ఎక్కువగా గ్రహించుతాయి. అయితే, మొక్కలుపెళ్ళు బాగాపెరుగుటకును, భాస్వరమును గ్రహించుటకు తగినశక్తిని పెళ్ళకుఇచ్చుటకై పాస్ఫేటు ఎరువులను పెళ్ళకు దగ్గరగావేయాలి.

పంజాబ్‌లో అనేక ప్రాంతములలో నేలలో భాస్వరము తక్కువగా లభించేచోట్ల రైతులు పొలములో జరిగిన పరిశీలనలననుసరించి, గోధుమ చల్లిన నేలలో విత్తనము క్రిందుగా నేలలో కన్నము చేసి, భాస్వరపు ఎరువులను వేసినప్పుడు, పంటపై చల్లినప్పటికంటె ఎక్కువ గోధుమపంట పండినట్లు కనుగొనబడింది. అంతేకాక, ఈ పద్ధతిని అవలంబించుటకు అయ్యే ఖర్చు కూడా తక్కువే.

ఉదాహరణకు ఒక క్వింటాలు గోధుమ ఖరీదు రూ. 75/- ల చొప్పున లెక్కవేసినట్లయితే విత్తనము క్రిందుగా ఎరువులను వేసినప్పుడు హెక్టారుకు రూ. 162 నుండి రూ. 5491 ల లాభము వచ్చినట్లు తేలింది. విత్తనము క్రిందుగా ఎరువును వేసే పద్ధతి ద్వారా భాస్వరపు ఎరువును వేయుటకు అవసముగా అయ్యే ఖర్చు రూ. 30 మాత్రమే కలిగి అధనపు ఆదాయముతో పోల్చినప్పుడు యీ ఖర్చు అతిస్వల్పమనే చెప్పాలి.

ఈ పద్ధతిని అవలంబించుటవలన మొక్కలు భాస్వరమును ఎక్కువ మొత్తములో, చాలా సులభముగా గ్రహించగలుగుతాయి. ఐదుపైన నేలలో ఈ పద్ధతిని అవలంబించవచ్చును. ఈ విధముగా ఎరువులు నేలలో చేసినప్పుడు వీటిని పంటపై చల్లినప్పటికంటే నేలలో మిగిలిన భాస్వరపు ఎరువు ప్రభావమువలన తరువాత పంటకు కూడా లాభము చేకూరుతుంది.

— ఐ. సి. ఎ. ఆర్.

గోధుమ పంట పోటీ ఫలితాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

అఖిల భారత రబీ గోధుమ పంట పోటీ (72-73) లో శ్రీగంగానగర్ (రాజస్థాన్) జిల్లాకు చెందిన శ్రీ బల్వంతసింగ్ ప్రథమ బహుమతిని పొందాడు. యితడు హెక్టారుకు 12,858 కిలోల గోధుమలు పండించాడు. ఇతడికి 3000 రూ॥ నగదు, 'కృషి పండిత్' యోగ్యతాపత్రమూ యిస్తారు.

హెక్టారు 9998 కిలోల గోధుమలుపండించి మూడవ బహుమతి పొందిన శ్రీ గురుదత్ సింగ్ భాటియా కూడా రాజస్థాన్‌కు చెందినవాడే. ఇతడికి 800 రూ॥లు యిస్తారు.

మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాకు చెందిన శ్రీ రేవ్‌నాథ్ చారే హెక్టారు 11,275 కిలోల గోధుమలు పండించి రెండవ బహుమతిని (రు. 1200 లు) గెలుచుచున్నాడు.

ఈ పోటీలను కేంద్ర వ్యవసాయ యంత్రాలయంవారి విస్తార నిర్దేశకాధికారులు నిర్వహించారు. ఈ ఏడాది ముగిసేలోగా ఢిల్లీలో ఈ విజేతలందరి ప్రత్యేకసభలో సన్మానిస్తారు.

[ఎస్. ఐ. యు.]

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్
ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిలో మీ పంటకు విలువైన క్రాయండి; వర్షపు, మిరప, కూరగాయలు మరియు రాష్ట్రీయ ఇండియా లిమిటెడ్ వేడుకనగ పంటలను సురక్షితంగా, పర్సిసైడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్ 31 రేసర్స్ స్ట్రీట్, బొంబాయి 400 001 అధిక పంటల ద్వారా అధిక ఆదాయం పుష్